సూర్య నేటి దినపత్రిక
www.suryaa.com
ఆదివారం 15 సెప్టెంబరు 2024 పేజీలు 8
గుంటూరు పల్నాడు

# చావుకొస్తున్న చదువులు

## శ్రీ చైతన్య స్కూల్ లో దారుణం

- ఇంటర్మీడియట్ చదువుతున్న విద్యార్థిని ఉరేసుకుని ఆత్మహత్య
- ఒకవైపు అనుమానం.. మరోవైపు అనారోగ్యం కారణమని చెప్పిన యువతి కుటుంబ సభ్యులు
- ఆలస్యంగా ఘటన వెలుగులోకి వచ్చిన వైనం
- కేసు నమోదుచేసి దర్యాప్తు చేపట్టిన పట్టాభిపురం పోలీసులు
- మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గుంటూరు ప్రభుత్వాసుపత్రికి తరలింపు

మిగతా 3లో



నేటి దినపత్రిక సూర్య, ఉమ్మడి గుంటూరు జిల్లా బ్యూరో

కొన్ని కార్పొరేట్ విద్యాసంస్థలు విద్యను వ్యాపారంగా మార్చేశాయి.. బిడ్డల భవిష్యత్తు బంగారమాయంగా ఉండాలని కోరుకునే తల్లిదండ్రులను పీల్చి పిప్పి చేసేస్తున్నారు.. ర్యాంకుల పేరుతో విద్యార్థులను బట్టి పట్టిస్తూ వారి మానసిక స్థితిని దెబ్బతీస్తున్నారు.. ర్యాంకులు సాధించాలని ఒత్తిళ్లకు గురిచేస్తూ తల్లిదండ్రులకు తీవ్ర శోకాన్ని మిగుల్చుతున్నారు.. తరగతికో రేటు నిర్ణయించి అంగట్లో సరుకుల్లా చదువును అమ్మకాలకు పెట్టేశారు.. ఒక మాటలో చెప్పాలంటే విద్యాశాఖ నిబంధనలకు తూట్లు పొడిచి జైళ్లను తలపించే విధంగా ఉన్న భవనాలలో విద్యాసంస్థలను నిర్వహిస్తున్నారు.. తప్పుడు ప్రకటనలతో ఊదరగొడుతూ విద్యార్థులను ఆకర్షితులను చేసి వారి జీవితాలతో ఆటలు ఆడుతున్నారు.. చదువుల పేరుతో మానసిక ఒత్తిళ్లకు గురిచేసి డిప్రెషన్ లోకి వెళ్ళేటట్లు చేసేస్తున్నారు.. కనీస సదుపాయాలు లేని భవనాలలో కార్పొరేట్, ప్రైవేట్ విద్యాసంస్థలతో పాటు హాస్టల్స్ ను నిర్వహిస్తున్నా విద్యాశాఖ అధికారులు కళ్ళుండి చూడలేకపోతున్నారు.. ప్రైవేట్ విద్యాసంస్థల నిర్వాహకులు విద్యార్థుల భద్రతను గాలికి వదిలి వేసినా పట్టించుకోకుండా మామూళ్లు అందుకుని ఏమీ తెలియనట్లు నటించేస్తున్నారు.. గుంటూరు జిల్లాలో వీధికో విద్యాసంస్థను ఏర్పాటు చేసి సాగిస్తున్న కొన్ని కార్పొరేట్ విద్యాసంస్థలపై గతంలో సర్వత్రా విమర్శలు వ్యక్తమయినా.. ప్రస్తుతం వస్తున్నా విద్యాశాఖ అధికారులకు చీమకుట్టినట్లుగా కూడా లేకపోవడం వారి బాధ్యతా రాహిత్యం.. నిర్లక్ష్యం.. మామూళ్ల మత్తుకు నిదర్శనమని చెప్పవచ్చు..



# జగన్ అయిదేళ్ల పాలనే రాష్ట్రానికి అతి పెద్ద విపత్తు

- ఆ పాలనలో అన్నమయ్య డ్యామ్ కొట్టుకుపోయింది.
- విపత్తు వేళ కనీస సాయం అందించని జగన్
- ఇకనైనా వరద రాజకీయాలు మానుకోవాలి
- వరదల వల్ల నష్టపోయిన వారిని ఆదుకుంటాం
- బుడమేరు, ఏలేరు రిజర్వాయర్ ఆధునికీకరణకు పకడ్బందీ ప్రణాళిక
- మీడియా సమావేశంలో మాట్లాడిన రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్



**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో:** 'అనుకోని విపత్తు వచ్చిన వేళ ప్రజలను మానవత్వంతో ఆదుకోవాల్సిన విపక్ష నాయకుడు బాధ్యత లేకుండా మాట్లాడుతున్నారు. గత 100 ఏళ్లలో ఎప్పుడు పడని విధంగా వర్షపాతం నమోదు కావడంతోనే అనుకోని వరద వచ్చింది. అప్పుడప్పుడు బయటకు వచ్చిన మేన్ మేడ్ ఫ్లడ్ అనడం జగన్ కు అలవాటు అయిపోయింది. అన్నమయ్య డ్యామ్ కొట్టుకుపోవడం కంటే మేన్ మేడ్ డిజాస్టర్ మరొకటి ఉండదు. జగన్ చేసిన అయిదేళ్ళ పాలనే రాష్ట్రానికి అతిపెద్ద విపత్తు. వైసీపీ సృష్టించిన విపత్తు వల్ల పాలన వ్యవస్థలు ధ్వంసం అయిపోయాయి' అని రాష్ట్ర ఆహార, పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ స్పష్టం చేశారు. వైసీపీ నాయకుడుగానీ, ఆ పార్టీ నాయకత్వంగానీ కనీసం క్షేత్రస్థాయిలోకి దిగి ఒక్క రూపాయి కూడా బాధితులకు సాయం చేసిన పాపాన పోలేదని, అలాంటి వారు విపత్తు వేళ రాజకీయ విమర్శలు చేయడం ఆ పార్టీ నైజాన్ని చూపుతుందన్నారు. శనివారం ఉదయం మంగళగిరిలోని జనసేన పార్టీ కేంద్ర కార్యాలయంలో మీడియా సమావేశం జరిగింది.

ఈ సందర్భంగా నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ “కూటమి ప్రభుత్వం పాలన మొదలై మూడు నెలలే అవుతోంది. అనుకోకుండా వచ్చిన విపత్తు వేళ ముఖ్యమంత్రితో సహా కూటమి ప్రభుత్వ నాయకులంతా క్షేత్రస్థాయికి దిగి బాధితులకు అండగా నిలిచాం. కనీస స్పందన లేని వైసీపీ నాయకులు ఇష్టానుసారం మాట్లాడటం మానుకోవాలి. వరద సహాయాన్ని చులకనగా చేస్తూ బాధ్యత లేకుండా జగన్ మాట్లాడుతున్నారు

**మూడు నెలలకే ఇంత ఏడుపైతే ఎలా?**

మూడు నెలలకే జగన్ ఈ స్థాయిలో ఏడుపు మొదలుపెట్టారంటే ఇక మిగిలిన కాలం ఇంకెంత ఏడుస్తారో? స్పందించే గుణం లేని జగన్ కు ఈ విపత్తు గురించి మాట్లాడే అర్హత లేదు. ముఖ్యమంత్రి చంద్రబాబు పదిరోజుల పాటు వరద ప్రాంతాల్లో క్షేత్రస్థాయి పర్యటనలు చేసి బాధితులకు

మిగతా 3లో..

## వైసిపి నేతలను విచారించిన మంగళగిరి రూరల్ పోలీసులు



..3లో..



## శ్రీశైల భక్త సేవామితి వారి ఆధ్వర్యంలో దాణా పంపిణీ



తెనాలి మేజర్ న్యూస్ : తెనాలిలోని శ్రీశైల భక్త సేవాసమితి వారి ఆధ్వర్యంలో ఇటీవల కురిసిన భారీ వర్షాలకు కొల్లిపర లంక గ్రామస్తులకు, ఆహారం, దుస్తులు అందించిన, శ్రీశైల భక్త సేవా సమితి వారు, నేడు పశువులకు, పశుగ్రాసం, తో పాటుగా, పశుదాణా, అందించి, వారిసేవలతో ప్రజలకు మరింత దగ్గరయ్యారయ్యారని, తెనాలి డియస్పి బి. జనార్ధనరావు పేర్కొన్నారు.ఈ సందర్భంగా, స్థానిక కొత్తపేట లోని దేవి ఫంక్షన్ హాలులో, శనివారం లంకగ్రామాలకు,పశుదాణా, మినప్పొట్టు, మరియు బెల్లం 20 టన్నులను పంపిణీ చెశారు.అలాగే ప్రజలందరు కూడా, వరద బాధితులకు తమ వంతు సహకారం అందించాలని, ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఆళ్ళ వేంకటనర్సయ్య, పి గోవర్ధన్, బ్రహ్మానంద గుప్త, కె. భారతి, యన్ వేణుగోపాల్, ఇతర శ్రీశైల సేవా సమితి సభ్యులు, పాలల్గొన్నారు.

## పిబిఎన్ కళాశాలలో ఘనంగా జాతీయ హిందీ దినోత్సవం



పొన్నూరు మేజర్ న్యూస్: దేశవ్యాప్తంగా ప్రాభావాన్ని చాటేందుకు హిందీ భాష ఎంతో అవసరమని పిబిఎన్ కళాశాల హిందీ విభాగ అధిపతి జే. రూయి దాస్ పేర్కొన్నారు. నిడుబ్రోలు పిబిఎన్ కళాశాలలో జాతీయ హిందీ దినోత్సవం కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపల్ డాక్టర్ శ్రీకాంత్ అధ్యక్షతన శనివారం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా రూయి దాస్ మాట్లాడుతూ దేవనాగరి లిపి నుండి ఉద్భవించిన హిందీ భాష ఎంతో మధురమైనదని ప్రపంచ భాషలలో హిందీ భాషకు ఎంతో ప్రాధాన్యత ఉన్నదని ఆయన పేర్కొన్నారు. హిందీ భాషలో ఎందరో కవులు మేధావులు రచయితలు తమ రచనల ద్వారా భాషాభివృద్ధికి తోడ్పాటు అందించారని ఆయన తెలిపారు. దేశవ్యాప్తంగా అధిక రాష్ట్రాలలో ప్రాచుర్యంలో ఉన్న హిందీ భాష మన భారతదేశ జాతీయ భాషగా ఎంతో ప్రాధాన్యతను సంతరించుకున్నదని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన వ్యాసరచన పోటీలలో ప్రతిభ కనపరిచిన విద్యార్థిని విద్యార్థులకు మెమొంటోలు, సర్టిఫికెట్లు అందజేయడం జరిగింది .ఈ కార్యక్రమంలో కళాశాల అకాడమీకి కోఆర్డినేటర్ డాక్టర్ కె. చిత్రరంజన్, రాజనీతి శాస్త్ర విభాగ అధిపతి జి .సాంబయ్య, అధ్యాపకులు విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## రెండు కేసుల అక్రమ మద్యం స్వాధీనం



మంగళగిరి మేజర్ న్యూస్: తుళ్ళూరు మండలం అనంత వరం గ్రామంలో 2 కేసుల అక్రమ తెలంగాణ మద్యం ను స్వాధీనం చేసుకుని, ఇద్దరు వ్యక్తులను మంగళగిరి సెబ్ అధికారులు అరెస్ట్ చేశారు. శనివారం ఉదయం మంగళగిరి కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. గుంటూరు జిల్లా స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ ఆఫీసర్ ఎం వెంకటేశ్వరరావు వివరాలను విలేకరుల సమావేశంలో వెల్లడించారు. విశ్వసనీయ సమాచారం మేరకు తుళ్ళూరు మండలం అనంతవరం గ్రామంలో రెండు నాన్ డ్యూటీ పెయిడ్ లిక్కర్ కేసులను స్వాధీనం చేసుకొని కె శివకుమారి, కట్లగుంట నరేష్ లను అరెస్ట్ చేసినట్లు తెలిపారు. మద్యం విలువ 50 వేలు రూపాయలు ఉంటుందని అన్నారు. విలేకరుల సమావేశంలో గుంటూరు జిల్లా ఇఎస్ రంగారెడ్డి, మంగళగిరి సీఐ టీ ప్రసన్న లక్ష్మీ సిబ్బంది పాల్గొన్నారు.

## దైవ చింతనతో కష్టాలను అధిగమించవచ్చు

### జిల్లా జనసేన పార్టీ అధికార ప్రతినిధి ఆళ్ళ హరి



గుంటూరు, మేజర్ న్యూస్: మానవ జీవితంలో ఎదురయ్యే ఎలాంటి అడ్డంకులనైనా, ఎం తటి కష్టాన్నైనా దైవ చింతనతో అధిగమించవచ్చని జిల్లా జనసేన పార్టీ అధికార ప్రతినిధి ఆళ్ళ హరి అన్నారు. అత్యంత వైభోపేతంగా జరుగుతున్న వినాయకచవితి వేడుకల్లో ఆయన శనివారం నగరంలో పలు ప్రాంతాల్లోని వినాయక మండపాలను దర్శించుకున్నారు. ఈ సందర్భంగా అన్నదాన కార్యక్రమాలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆళ్ళ హరి మాట్లాడుతూ వినాయకచవితి వేడుకల్లో యువత పెద్దఎత్తున పాల్గొంటున్నారని, యువతను ఆధ్యాత్మిక మార్గం వైపు నడిపించటంలో గణపతి మహోత్సవాలు దోహదపడుతున్నాయన్నారు. చాగంటి కోటేశ్వరరావు ,గరికపాటి నరసింహారావు లాంటి ప్రవచనకర్తల ఉపన్యాసాలతో ప్రజలు మానసిక దౌర్భాల్యాల నుంచి బయపడుతున్నారని పేర్కొన్నారు. ఈ వేడుకల్లో ఒంగోలు శ్రీను, అభి, శివారెడ్డి, శశి, తోట కార్తీక్, కె హరీష్, మాదాసు శేఖర్, జడా సురేష్, సుధా పిచ్చయ్య, వినయ్, సలాం దన్నాల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# రక్తదానం చేయండి, ప్రాణదాతలు కండి: జాగర్లమూడి మురళీ మోహన్



బి ఎన్ మిత్ర, ఎన్ సాంబశివరావు, వర్రె సుబ్రహ్మణ్యం, సిహెచ్ శివాజీ, సాయి కిరణ్, హరి, మేకల రామారావు, టి ధనుంజయ రెడ్డి, శ్రీనివాస్, బాలకృష్ణ తో పాటుగా ఎన్ ఎస్ ఎస్ ఇన్చార్జి వి రాహుల్, చరణ్, అజయ్ బాబు, కళాశాల మరియు ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి రక్తదానం చేయడం ద్వారా ఆపదలో ఉన్న వారి ప్రాణాలను రక్షించగలరని జెకెసి కళాశాల సెక్రటరీ, కరస్పాండెంట్ జాగర్లమూడి మురళీ మోహన్ తెలిపారు. మానవత స్వచ్ఛంద సేవా సంస్థ మరియు జెకెసి కళాశాల సంయుక్తంగా నిర్వహించిన రక్తదాన శిబిరాన్ని సెక్రటరీ, కరస్పాండెంట్ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ శిబిరంలో చురుకుగా పాల్గొని రక్తదానం చేసిన 70 మంది విద్యార్థినీ విద్యార్థులను మురళీమోహన్ అభినందించారు. జి జి హెచ్ బ్లడ్ బ్యాంక్ వైద్యులు డాక్టర్ శివ శంకర్ మాట్లాడుతూ 18 సంవత్సరాల నుండి 70 సంవత్సరాల లోపు ప్రతి మూడు నెలలకు ఒకసారి రక్తదానం చేయొచ్చని, ఈ అంశం పట్ల ప్రజలలో ఉన్న అపోహలను ఇక్కడ రక్త దానం చేసిన విద్యార్థినీ విద్యార్థులు తొలగించాలని కోరారు. ఈ రక్త దాన శిబిరంలో స్వచ్ఛందంగా ముందుకు వచ్చి రక్తం దానం చేసిన దాతలకు కార్యక్రమ నిర్వాహకుల చేతుల మీదుగా ప్రశంసా పత్రాలను అందజేశారు. జెకెసి కళాశాల ప్రిన్సిపల్ ఐ నాగేశ్వరరావు రక్తదానం చేసిన విద్యార్థినీ విద్యార్థులకు పండ్లు అందించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఐ ప్రసాద్, మానవత ప్రెసిడెంట్ కొమ్మాలపాటి శ్రీనివాస రావు, సెక్రటరీ కె సతీష్, రక్తదాన కమిటీ చైర్మన్ గురవారెడ్డి,

# ఆపద సమయంలో ప్రజలను ఆదుకోవడం మనందరి బాధ్యత



పెదకాకాని మేజర్ న్యూస్ : ప్రకృతి విపత్తులు సంభవించినప్పుడు ఆపద సమయంలో ఉన్న ప్రజలను ఆదుకోవటం ప్రతి ఒక్కరూ బాధ్యతగా భావించాలని తెలుగుదేశం పార్టీ జిల్లా బీసీ సెల్ అధికార ప్రతినిధి గద్దం శ్రీనివాస్ అన్నారు శనివారం విజయవాడ వరద బాధితుల సహాయార్థం గుంటూరుకు చెందిన పీఎస్ఆర్ ఇన్ ఫ్రా అధినేత బి,శ్రీనివాసరావు%d% డ్రీమ్స్ ఒలింపియాడ్ స్కూల్ డైరెక్టర్ లక్ష్మీదేవి రూ.5 లక్షలు రజక కమిటీ తరపున బి శ్రీనివాస్ రావు ఐదు లక్షల రూపాయలు రాష్ట్ర ఐటీ %d% విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ కు ఇవ్వటం జరిగింది ఈ సందర్భంగా గద్దం శ్రీనివాసరావు మాట్లాడుతూ వరద బాధితులను ఆదుకోవడంలో ప్రభుత్వం పూర్తిగా సహకరిస్తుందని రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రజలకు మనోధైర్యాన్ని కల్పిస్తూ తిరిగి విజయవాడ లో సాధారణ పరిస్థితి తీసుకురావడానికి కృషి చేస్తున్నారని భవిష్యత్తులో విజయవాడ ముంపుకు గురి కాకుండా పటిష్టమైన చర్యలు చేపడుతున్నారని అన్నారు ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు అక్కినపల్లి బాలయ్య రాష్ట్ర కార్యదర్శి పోదిలి శ్రీనివాస్ తెలుగుదేశం పార్టీ జిల్లా బీసీ సెల్ అధికార ప్రతినిధి రాచకొండ లక్ష్మయ్య తెలుగుదేశం పార్టీ బీసీ సీనియర్ నాయకులు ఆత్మకూరి బ్రహ్మయ్య ప్రముఖ లాయర్ వలేటి నాగేశ్వరావు నాయకులు పాల్గొన్నారు

## సి.పి.ఆర్ పై అవగాహన అవసరం: డా.హరిత



పెదకాకాని మేజర్ న్యూస్ : గుండె సంభంధిత వ్యాధులు, సి.పి.ఆర్ (కార్డియో పల్మనరీ రిసిసిటేషన్) పై అవగాహన కలిగి ఉండాలనీ, సి.పి.ఆర్ చికిత్స తెలియడం వలన కుటుంబ సభ్యులు, ఇతరుల ప్రాణాలను రక్షించగలు గుతారని ఆస్టర్ రమేష్ హాస్పిటల్ సీనియర్ కార్డియాలజిస్ట్ డాక్టర్ పి.ఎన్.ఎస్ హరిత తెలిపారు. వాసిరెడ్డి వెంకటాద్రి ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ కళాశాల ఎన్.ఎస్.ఎస్, ఎన్.సి.సి విద్యార్థుల ఆధ్వర్యంలో ప్రపంచ ప్రథమ చికిత్స దినోత్సవం సందర్భంగా 'యంగ్ లైఫ్ సేవర్స్ " అంశంపై సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు ముఖ్య వక్తగా డా. హరిత పాల్గొని విద్యార్థులు, ఆధ్యాపకులకు గుండె సంభందిత వ్యాధులు, సి.పి. ఆర్ విధానం పై అవగాహన కలిగించారు. ఆస్టర్ రమేష్ హాస్పిటల్ సిబ్బంది సి.పి.ఆర్ విధానాన్ని నమూనా ఆధారంగా వివరించారు. ఈ సందర్భంగా డా.హరిత మాట్లడుతూ ప్రతి 100 మందిలో 70 మందిని సి.పి.ఆర్ చికిత్స వలన కాపాడే అవకాశం ఉందని అన్నారు. శ్వాస తీసుకోవడం ఆగిపోయినా లేదా గుండె కొట్టుకోవడం ఆగిపోయినా సి.పి.ఆర్ వారి ప్రాణాలను కాపాడంలో సహాయ పడుతుందని తెలిపారు. సి.పి.ఆర్ ప్రథమ చికిత్సవలన ప్రాణాలను నిలపగలమని అన్నారు.ఈ కార్యక్రమంలో వివిఐటి ప్రిన్సిపాల్ డా.వై.మల్లికార్జున రెడ్డి. ఎన్.ఎస్.ఎస్ అధికారి డా. భక్తసింగ్, ఎన్.సి.సి అధికారులు బిజెన్ బాషా, డా.ఆళ్ల శ్రీవాణి, విద్యార్థులు, ఆధ్యాపకులు పాల్గొన్నారు.

## బాధితులను ఆదుకోవటంలో, హార్వెస్ట్ఇండియా ముందుంటుంది



తెనాలి మేజర్ న్యూస్ : బాధితులను ఆదుకోవడంలో హార్వెస్ట్ ఇండియా సంస్థ ఎప్పుడూ ముందు వరుసలో ఉంటుందని హార్వెస్ట్ ఇండియా అధినేత తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డాక్టర్ కత్తెర సురేష్ కుమార్ పేర్కొన్నారు కొల్లిపర మండలం కొత్తూరు లంక మునగలపల్లి లంకల గ్రామాల్లో శనివారం వరద ముంపు కు గురైన 500 మంది బాధితులకు నిత్యవసరాలు బియ్యం కూరగాయలు పంపిణీ చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రకృతి విపత్తులు సంభవించినప్పుడు లంక గ్రామంలో అనేక పర్యాయాలు నిత్యవసరాలు కూరగాయలు బియ్యం తో పాటు మందులు కూడా పంపిణీ చేసిన విషయాన్ని గుర్తు చేసుకున్నారు బాధితులను ఆదుకునేందుకు తమ సంస్థ ముందు వరుసలో ఉంటుందని చెప్పారు బాధితులను ఆదుకోవడం లో ఉన్న ఆనందం మరి ఎక్కడ ఉండదని తెలిపారు. కొత్తూరు లంక మునగలపల్లి లంక గ్రామాల్లో బియ్యం కూరగాయలు నిత్యవసరాలు పంపిణీ చేశారు కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు మాస్ వ్యవస్థాపక అధ్యక్షుడు సుద్దపల్లి నాగరాజు న్యాయవాది బుల్ల రవికుమార్ స్థానిక నాయకులు చొప్పర బసవయ్య అరవపల్లి అప్పయ్య అరవపల్లి శివన్నారాయణ ప్రసాదు మునిపల్లి వెంకట్రావు రాధాకృష్ణమూర్తి కె ఎస్ కె టీం పాల్గొన్నారు.

## ఫిరంగిపురంలో బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమం



ఫిరంగిపురం మేజర్ న్యూస్: ఫిరంగిపురం బిజెపి మండల కార్యవర్గ సమావేశం జరిగింది బిజెపి మండలాధ్యక్షుడు విశ్వ నాధుని హరిబాబు ఆధ్వర్యంలో మహా సభ్యత్వ ప్రముఖ సభ్యత ప్రముఖ శ్రీ తాడువారి రామకృష్ణ సభ్యత్వాల నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించారు ఈ కార్యక్రమానికి గుంటూరు జిల్లా బిజెపి కోశాధికారి నారాయణ మండల ప్రధాన కార్యదర్శి చదలవల శ్రీనివాసరావు వైస్ ప్రెసిడెంట్ బతిన్ సుబ్బారావు మరియు నేరెళ్ల శ్రీనివాసరావు గుంటూరు జిల్లా బిజెపి కార్యవర్గ సభ్యులు కాశీ విశ్వనాథరెడ్డి పాల్గొన్నారు ఆంధ్ర రాష్ట్రంలో బిజెపి సభ్యత్వాలనుకోటిగా నమోదు చేయాలని ఆంధ్రప్రదేశ్ బిజెపి అధ్యక్షురాలు పురందరేశ్వరి దగ్గుబాటి పురందర సారీ గారి పిలుపు మేరకు ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు నిర్వాహకులు తెలిపారు

## బడేపురంలో ఘనంగా గణేష్ ఉత్సవాలు

తాడికొండ మేజర్ న్యూస్ బడే పురం గ్రామంలో జనసేన యూత్ ఆధ్వర్యంలో వినాయక చవితి పర్వదిన సందర్భంగా అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా జనసేన అధ్యక్షులు గాదె వెంకటేశ్వరరావు,జనసేన రాష్ట్ర కమిటీ సభ్యులు బోనబోయిన శ్రీనివాస్ యాదవ్, రాష్ట్ర వాణిజ్య విభాగం జనరల్ సెక్రటరీ బండ్ల కోటేశ్వరరావు ,తాడికొండ సీఐకే వాసు ,కమిటీ సభ్యులు తాయికాంతి కిరణ్ ,నీలాద్రి వెంకటేశ్వరరావు, కాలిశెట్టి రాజీవ్ ,మొగిలివిజయ్ ,మణికంఠ ,కాలిశెట్టి మోహన్ రావు ,గద్దె బుజ్జి అధిక సంఖ్యలో గ్రామస్తులు పాల్గొన్నారు



# వైసిపి నేతలను విచారించిన మంగళగిరి రూరల్ పోలీసులు

- విచారణకు హాజరైన ఎమ్మెల్సీలు లేళ్ల అప్పిరెడ్డి, తలశిల రఘురాం, దేవినేని అవినాష్, జోగి రమేష్‌లు
- సెల్ ఫోన్లు ఇవ్వలేదు.
- విచారణకు సహకరించడం లేదు.
- నార్త్ సబ్ డివిజన్ డిఎస్పి మురళీకృష్ణ







**మంగళగిరి మేజర్ న్యూస్ :** మంగళగిరి తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంపై దాడి చేసిన కేసులో వైసిపి నేతలను సుప్రీం కోర్టు ఆదేశాల మేరకు మంగళగిరి రూరల్ పోలీసులు శనివారం విచారించారు. వైసిపి ఎమ్మెల్సీలు లేళ్ళ అప్పిరెడ్డి, తలశిల రఘురాం, దేవినేని అవినాష్, విజయవాడ న్యాయవాది బొగ్గ గవాస్కర్ లు మధ్యాహ్నం మూడు గంటల నుంచి రాత్రి 9 గంటల వరకు మంగళగిరి రూరల్ పోలీస్ స్టేషన్లో పోలీసులు విచారించారు. ఏఎస్పి కొల్లి శ్రీనివాసరావు నార్త్ సబ్ డివిజన్ డీఎస్పీ మురళి కృష్ణ, రూరల్ సిఐ శ్రీనివాసరావు లు నేతలను విచారించారు.వైసిపి ఎమ్మెల్సీలు లేళ్ళ అప్పిరెడ్డి, తలశిల రఘురాం, దేవినేని అవినాష్, విజయవాడ న్యాయవాది బొగ్గ గవాస్కర్ లు శనివారం మంగళగిరి రూరల్ పోలీస్ స్టేషన్లో జరిగిన విచారణకు హాజరయ్యారు. మధ్యాహ్నం ప్రారంభమైన విచారణ సుదీర్ఘ సమయం పాటు రాత్రి వరకూ కొనసాగింది. నార్త్ సబ్ డివిజన్ డీఎస్పీ మురళి కృష్ణ, ఏఎస్పి కొల్లి శ్రీనివాసరావు,రూరల్ సిఐ శ్రీనివాసరావు లు నేతలను విచారించారు. పోలీసులు విచారణలో 35 ప్రశ్నలను అడిగి వైసీపీ నేతల నుండి వివరాలు సేకరించారు. ఘటన సమయంలో మీరు వినియోగించిన సెల్ ఫోన్లు, కార్లు, ఎవరెవరితో మాట్లాడారు. అనే అంశాలను సంధించారు. కొన్ని ప్రశ్నలకు తెలియదు గుర్తులేదు అనే సమాచారం వైసీపీ నేతలు తెలిపినట్లు తెలుస్తుంది.

**జోగి రమేష్ విచారణకు హాజరు**

సీఎం చంద్రబాబు నివాసం పై దాడి కేసులో వైసిపి మాజీ మంత్రి జోగి రమేష్ రాత్రి 8 గంటలకు మంగళగిరి రూరల్ పోలీస్ స్టేషన్ కు విచారణ నిమిత్తం వచ్చారు. రాత్రి 9 గంటలకు తిరిగి విచారణ ముగించుకుని వెళ్ళారు.

**పోలీసుల విచారణకు సహకరిస్తున్నారు: వైసిపి న్యాయవాది శర్మ**

సుప్రీంకోర్టు ఆదేశాలు మేరకు వైసిపి నేతలు పోలీసులకు పూర్తిస్థాయిలో విచారణకు సహకారం అందిస్తున్నారని వైసీపీ న్యాయవాది శర్మ శనివారం రాత్రి తెలిపారు. వైసీపీ నేతల విచారణ ముగింపు అనంతరం శర్మ మీడియాతో మాట్లాడారు. సుప్రీంకోర్టు నిబంధన ప్రకారం సెల్ ఫోన్ లు ఇవ్వలేదని, పాస్ పోర్ట్ లను పోలీసులకు అందచేయటం జరిగింది అన్నారు. పోలీసులు ఎప్పుడు విచారణకు పిలిస్తే అప్పుడు వచ్చేందుకు వారు సిద్ధంగా ఉన్నారని తెలిపారు.

**మళ్ళీ విచారణకు పిలుస్తాం: డీఎస్పీ మురళీ కృష్ణ**

టిడిపి కేంద్ర కార్యాలయం పై దాడి కేసుతోపాటు కరకట్ట వెంబడి గల ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నివాసం పై దాడి కేసులో వైసిపి నేతలను విచారించామని డిఎస్పి మురళీకృష్ణ తెలిపారు. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు దేవినేని అవినాష్,జోగి రమేష్,లేళ్ళ అప్పిరెడ్డి గవాస్కర్ తలశిల రఘురాం లు తమ పాస్ పోర్టు లను అప్పగించారని తెలిపారు. దర్యాప్తుకు వైసిపి నేతలు సహకరించలేదని అడిగిన ప్రశ్నలకు సరైన సమాధానం ఇవ్వలేదని డిఎస్పి తెలిపారు. ఆ సమయంలో వారి ఇంటి వద్ద ఉన్నామని తెలిపారని కానీ ఇంటి వద్ద లేరని పోలీసుల విచారణలో తేలిందని పేర్కొన్నారు. చాలా ప్రశ్నలకు తెలియదని సమాధానం చెప్పారని పేర్కొన్నారు. వారిచ్చిన సమాధానాలను తిరిగి పరిశీలించి అవసరమైతే మళ్లీ విచారణకు పిలిపిస్తామని డీఎస్పీ మురళీ కృష్ణ తెలిపారు.

# జగన్ అయిదేళ్ళ పాలనే రాష్ట్రానికి అతి పెద్ద విపత్తు

(మొదటిపేజీ తరువాయి)

భరోసాగా నిలిచారు. ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ విపత్తు వేళ తన సొంత నిధు లను రూ. 4 కోట్లను వరదలో చిక్కుకున్న 400 పంచాయతీలకు ఇవ్వడమే కాకుండా రెండు తెలుగు రాష్ట్రాలకు చెరో కోటి రూపాయల చొప్పున అందించారు. పవన్ కళ్యాణ్ ఔదార్యం ముందు విపక్ష నేతగా జగన్ పూర్తిస్థాయిలో తేలిపోయారు. 2019–24 మధ్య జనసేన పార్టీ అధికారంలో లేని సమయంలో విపత్తులు వచ్చిన వేళ చాలా బాధ్యతతో మాట్లాడాము. రాజకీయ విమర్శలు కాకుండా ప్రభుత్వానికి, ప్రజలకు ఉపయోగపడే సూచనలు అందించింది. జన సైనికులు, వీరమహిళలు ప్రజలు కష్టాల్లో ఉంటే వెంటనే స్పందించారు. ఇప్పటి వరదల సమయంలో సైతం మా పార్టీ నాయకులు, వీర మహిళలు, జన సైనికులు ఎన్నో సేవా కార్యక్రమాలు చేశారు

**ఏలేరు ఆధునీకరణకు రూ.1000 కోట్లతో ప్రణాళిక**

అధికారం చేపట్టిన వెంటనే పవన్ కళ్యాణ్ ఏలేరు రిజర్వాయర్ ఆధునీకీకరణ, సుద్దగడ్డ ఆధునికీకరణ మీద దృష్టి పెట్టారు. అధికారులతో పలుమార్లు సమావేశమై ఆధునికీకరణ కోసం రూ. 1000 కోట్లతో ప్రాథమిక ప్రణాళిక రూపొందించారు. ఏలేరు ఆధునికీకరణకు వైసీపీ ప్రభుత్వంలో రూపాయి ఖర్చు చేయలేదు. పైగా ఆ పనులు నిలుపు చేశారు. నిన్నటి రోజున పిఠాపురం పర్యటనకు వెళ్లినప్పుడు ఏలేరు ఆధునికీకరణ ఎందుకు చేయలేదు అని ప్రశ్నిస్తే జగన్ విచిత్రంగా మాట్లాడారు. వర్షాలు కురిశాయి కాబట్టి పనులు చేయలేదు అని జగన్ మాట్లాడటం హాస్యాస్పదంగా ఉంది. పిఠాపురం నియోజకవర్గంలో పర్యటించిన జగన్ ... తన పేరు మీదున్న జగనన్న కాలనీకి ఎందుకు వెళ్లలేదు? తూతూ మంత్రంగా పర్యటన చేసి రాజకీయ విమర్శలు చేసి వెళ్లిపోయారు. జగన్ ఏనాడు బాధలో ఉన్న ప్రజలకు రూ. లక్ష కూడా సొంత డబ్బు ఇవ్వలేదు.

**12 రోజుల తరవాత జగన్ పరామర్శకు వెళ్లారు**

జగన్ సొంత జిల్లాలో వైసీపీ వాళ్ళు ఇసుక దోపిడీకి అన్నమయ్య ప్రాజెక్టు కొట్టుకుపోతే 12 రోజులకు తీరిగ్గా బాధితుల పరామర్శకు ముఖ్యమంత్రి హోదాలో జగన్ వెళ్లారు. ప్రాజెక్టు కింద భాగంలో ఇసుకను తోడుకునేందుకు నీరును దిగువకు వదలకుండా అన్నమయ్య ప్రాజెక్ట్ కొట్టుకుపోయేలా చేసిన ఘనకార్యమే నిజమైన మేన్ మేడ్ డిజాస్టర్ అని జగన్ తెలుసుకోవాలి. అన్నమయ్య ప్రాజెక్ట్ బాధితులకు ఐదు సెంట్ల స్థలంలో ఇళ్లు కట్టిస్తామని, ఉద్యోగాలు ఇప్పిస్తామని చెప్పిన జగన్ ఆ మాటను నిలబెట్టుకోలేకపోయారు. బాధితులు ఎవరికీ వైసీపీ ప్రభుత్వ చివరి రోజు వరకు ఇంటి తాళాలు చేతికి రాలేదు. సొంత జిల్లా ప్రజలనే జగన్ మోసం చేశారు. అన్నమయ్య ప్రాజెక్ట్ కొట్టుకుపోవడం లాంటి విపత్తు వస్తే బాధితులను ఏమాత్రం అప్పటి ప్రభుత్వం ఆదుకోలేకపోయింది. ఆ సమయంలో కూడా జనసైనికులు, వీరమహిళలు స్పందించి అన్నమయ్య ప్రాజెక్టు బాధితులను ఆదుకున్నారు. అన్నమయ్య ప్రాజెక్ట్ బాధితులకు ఇప్పటికీ ఏమాత్రం న్యాయం జరగలేదు.

**రైతులను విషయంలోనూ జగన్ చేసింది మోసమే**

పంటల బీమా విషయంలో జగన్ నోటికి ఏమీ వస్తే అది మాట్లాడుతున్నారు. ఆయన చెప్పేవన్నీ అబద్ధాలే. చేసిందంతా మోసమే. ఇటీవల విజయవాడకు వచ్చిన కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ ప్రధాన మంత్రి ఫసల్ బీమా యోజన పథకం కింద గత వైసీపీ ప్రభుత్వం రూపాయి %ఎదీ% కూడా చెల్లించలేదని స్పష్టం చేశారు. 2020 ఖరీఫ్ నుంచి ఫసల్ బీమా యోజన ప్రీమియం సొమ్ములను గత ప్రభుత్వం చెల్లించలేదు. బీమా సొమ్ములు ఎవరికి ఇవ్వలేదు. క్షేత్రస్థాయిలో బీమా అందిన దాఖలాలు లేవు. దీనిపై జగన్ అబద్ధాలు, మభ్యపెట్టే మాటలు చెబుతున్నారు. వరద బాధితులకు కనీస సహాయం చేయకుండా మీడియా ముందు కాగితాలు పట్టుకొని ఊగిపోతే జనం నమ్మే పరిస్థితులో లేరు. బాధ్యత లేని వ్యక్తిగా జగన్ మిగిలిపోయారు.

**విపత్తులో నష్టపోయిన బాధితుల్ని ఆదుకుంటాం**

అనుకోకుండా వచ్చిన విపత్తులో నష్టపోయిన ప్రతి ఒక్కరినీ ఆదుకునేందుకు కూటమి ప్రభుత్వం మానవత్వంతో ముందుకు వెళ్తోంది. ఆస్తి నష్టం మీద పూర్తిస్థాయిలో వివరంగా లెక్కలు సేకరించే పని జరుగుతోంది. వరద నష్టం జరిగిన ప్రాంతాల్లో ఇప్పటికే ప్రభుత్వ సిబ్బంది ఇంటింటికీ వెళ్లి నష్టాన్ని గణన చేస్తున్నారు. ఆటోలుగానీ, ద్విచక్ర వాహనాలుగానీ, వస్తువులుగానీ నష్టపోతే ఆ వివరాలు నమోదు చేస్తున్నారు. ఇది పూర్తి కాగానే బాధితులకు ఎలాంటి సాయం అందించాలి అనే నిర్ణయం తీసుకుంటాం. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగాలేకపోయినా... విపత్తు వేళ నష్టపోయిన బాధితులకు తగిన న్యాయం చేయాలని బలంగా నిర్ణయించుకున్నాం. ఏలేరు రిజర్వాయర్, బుడమేరు ఆధునికీకరణ విషయంలో ఓ ప్రణాళికతో ముందుకు వెళ్తాం. దీనిపై శాశ్వత పరిష్కారాన్ని ఆలోచించి అమలు అయ్యేలా చూస్తాం. వరద బాధితులకు 2.3 లక్షల ఆహార కిట్లను అందజేశాం. రేషన్ కార్డు లేకున్నా, ఆధార్ కార్డు ఉంటే కిట్ అందేలా చర్యలు తీసుకున్నాం. పక్కనే ఉన్న మైలవరం నియోజకవర్గానికి 33 వేల కిట్లు, అలాగే తూర్పు గోదావరి జిల్లాకు 15 వేల కిట్లను అక్కడ వరద బాధితులకు అందేలా ఏర్పాట్లు చేశాం. కూటమి ప్రభుత్వం రాజకీయాలకు అతీతంగా సాయం అందేలా చూస్తున్నాం" అన్నారు. మీడియా సమావేశంలో శాసనమండలి సభ్యులు పిడుగు హరిప్రసాద్ , జనసేన పార్టీ కార్యక్రమాల నిర్వహణ కమిటీ కన్వీనర్ కళ్యాణం శివ శ్రీనివాస్, పార్టీ రాష్ట్ర కార్యదర్శి మండలి రాజేష్ పాల్గొన్నారు.

## రైతులకు కౌలు చెల్లింపు కోసం నిధులు కేటాయించటం హర్షణీయం... రాజధాని అమరావతి జేఏసీ



**గుంటూరు, మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి కోసం భూములు ఇచ్చిన రైతులకు పెండింగ్లో ఉన్న వార్షిక కౌలును చెల్లించాలని నిర్ణయించిన ప్రభుత్వానికి రాజధాని అమరావతి ఐక్యకార్యాచరణ సమితి శనివారం ధన్యవాదాలు తెలిపింది. రైతులకు ఇచ్చిన హామీ నిలబెట్టుకున్నందుకు కృతజ్ఞతలు తెలిపింది. కౌలు నిమిత్తం ప్రభుత్వం ఓటాన్ ఎకౌంట్లో కేటాయించిన బడ్జెట్ రూ.400 కోట్ల నిధులను సీఆర్డీఏకి విడుదల చేస్తూ ఆదేశాలిచ్చిన ప్రభుత్వ నిర్ణయం పట్ల హర్షం వ్యక్తం చేసింది. కౌలు రైతులకు ఉన్న బకాయిలు సైతం ప్రభుత్వం వీలైనంత త్వరలో విడుదల చేయాలని రాజధాని అమరావతి జేఏసీ సభ్యులు అమరావతి రాజధాని రైతు సమీకరణ సమాఖ్య అధ్యక్షులు మాదల శ్రీనివాసు కోరారు.

## చావుకొస్తున్న చదువులు..!

**నేటి దినపత్రిక సూర్య, ఉమ్మడి గుంటూరు జిల్లా బ్యూరో:** గుంటూరులోని శ్రీ చైతన్య విద్యాసంస్థల్లో భయానక చదువులు కనబడుతున్నాయి. కొన్ని అనువార్య కారణాల వలన యువతి ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్న సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. పల్నాడు జిల్లాకు చెందిన సాంబశివరావు భాగ్యలక్ష్మిల కుమార్తె వి.దివ్య విద్యా నగర్ 7/2 లోని శ్రీ చైతన్య విద్యా సంస్థల్లో ప్రస్తుతం ఇంటర్మీడియట్ రెండవ సంవత్సరం హాస్టల్ లో వుంటూ చదువుతుంది. కొన్ని అనువార్య కారణాల వలన ఇటీవల ఇంటికి వెళ్లి మరలా కాలేజీ కి వచ్చింది. ఏమైందో తెలియదు గానీ కాలేజ్ కి వచ్చిన అతి కొద్ది సమయంలోనే రూంలో శుక్రవారం ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకుని చనిపోయింది. తమ కుమార్తె ఆత్మహత్య చేసుకోలేదని, మృతిపై పలు అనుమానాలు ఉన్నాయని చెబుతూనే ఆరోగ్యం బాగా ఉండటం లేదని కుటుంబ సభ్యులు తెలియజేశారు. మరోవైపు అంతా అయిపోయింది.. కాలేజీ గురించి ఏమి చెప్పినా మా అమ్మాయి మాకు దక్కలేదు అంటూ కన్నీరు మున్నీరుగా విలపించారు. ఇక మరోవైపు దివ్య చదువు పరంగా బాగా వెనకబడిందని, ఇంటర్ ఫస్టియర్ లో చాలా సబ్జెక్టులు మిగిలి ఉన్నాయని, ఆ ఆవేదనతోనే విద్యార్థిని ఆత్మహత్య చేసుకుని ఉండవచ్చని కాలేజీలోని తోటి స్నేహితులు చెప్పుకొచ్చారు. ఘటన విషయం తెలుసుకున్న పట్టాభిపురం పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ విషయంపై పట్టాభిపురం సిఐకు నేటి దినపత్రిక సూర్య వివరణ కోరడామని ఫోన్ చేయగా స్పందించలేదు. ఇక విద్యార్థి శ్రీ చైతన్య కాలేజీలో కొన్ని రోజులు మాత్రమే ఉందని, ఆరోగ్యం పరంగా కూడా బాగా ఇబ్బంది పడేదని, తమ స్టాఫ్ ఎలాంటి మానసిక ఒత్తిళ్లకు గురి చేయలేదని యాజమాన్యం సూర్య విలేఖరికి వివరించారు. ఏది ఏమైనా విద్యార్థిని మృతి కళాశాలలో జరిగింది కాబట్టి ఘటన బాధ్యత కళాశాలకే చెందుతుందని విద్యార్థి సంఘాల నాయకులు తెలుపుతున్నారు.

## పుట్టలమ్మ తల్లి ఆలయంలో వన గణపతి మహోత్సవాలు



**గుంటూరు రూరల్, మేజర్ న్యూస్:** గుంటూరు నగర శివారు చల్లవారిపాలెం శ్రీ పుట్టలమ్మ తల్లి ఆలయం ప్రాంగణంలో ఏర్పాటు చేసిన 20వ వన గణపతి మహోత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. ఈ సందర్భంగా శనివారం 8 వేల మందికి భారీ అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. శ్రీ పుట్టలమ్మ తల్లి సేవా సంఘం ఆధ్వర్యంలో ఈ వినాయక ఉత్సవాలను నిర్వహిస్తున్నారు. ఆదివారం సాయంత్రం ఐదు గంటలకు స్వామివారి లడ్డువేలం.. అనంతరం వినాయక నిమజ్జనం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు కమిటీ సభ్యులు సూదా పిచ్చయ్య తెలిపారు.

## విద్యానగర్లో పోషకాహార మాసోత్సవాలు



**వినుకొండ, మేజర్ న్యూస్ :** పట్టణం ప్రాజెక్టు పరిధి లోని విద్యానగర్ అంగన్వాడీ కేంద్రము నందు పోషకాహార మాసోత్సవాలు ఘనంగా జరిపారు . కార్యక్రమానికి సూపర్వైజర్ కే శ్రీలత అధ్యక్షత వహించి మాట్లాడుతూ పౌష్టికాహారంతో రక్తహీనతను నివారించవచ్చని , గర్భిణీలకు బాలింతలకు , ఎదిగే పిల్లలకు ప్రభుత్వం పోషకాహారాన్ని అంద జేస్తుందని మధ్యాహ్నం భోజనం పథకం ద్వారా పౌష్టికాహారాన్ని అందజేస్తున్నారని దీని వల్ల పిల్లలు మహిళలలో రక్తహీనత లోప పోషణను నివారణంచవచ్చు అని తెలిపారు. తల్లిదండ్రులు చిన్నపిల్లలు ఆరోగ్యం పట్ల ప్రత్యేక దృష్టి కనబరచాలని తెలిపారు పుట్టిన పిల్లల్లో డబ్బా పాలు కాకుండా తల్లిపాలు మాత్రమే ఇవ్వాలి పోషకాలు కలిగిన ఆహారాన్ని తీసుకోవడం వల్ల అనారోగ్యం పాలు కాకుండా ఆరోగ్యంగా ఉంటారని ఆరోగ్యమే మహాభాగ్యం అని తెలియజేశారు అందరూ కూడా మాంసకృత్తులు అధికంగా ఉండే చిరుధాన్యాలు ఆకుకూరలు ముఖ్యంగా మునగాకు పండ్లు తీసుకొని ప్రతి ఒక్కరూ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని అన్నారు అనంతరం అంగన్వాడి కార్యకర్తలు మానవహారం నిర్వహించారు మరియు ర్యాలీ నిర్వహించారు . కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు పివి గాయత్రి సునీత సుధారాణి ప్రసూనాంబ కేజే జ్యోతి అరుణకుమారి నిర్మల జ్యోతి నాగజ్యోతి లక్ష్మీ ప్రసన్న రేవతి విజయ కుమారి సోనీ మేరీ కనక మ్మ సరస్వతి మహబూబ్ శకుంతల మరియమ్మ ఎలిజిబెత్ నాగమణి ఉమామహేశ్వరి అరుణ ఉమాశంకరి ఆయాలు కోటమ్మ, గర్భిణీలు బాలింతలు పాల్గొన్నారు.

## అధ్యాత్మిక చింతనతోనే ఆరోగ్యకరమైన సమాజం సాధ్యం

**జనసేన రాష్ట్ర కార్యదర్శి నాయబ్ కమాల్**



**గుంటూరు, మేజర్ న్యూస్ :** ఏ పండుగకు లేని విశిష్టత వినాయకచవితికి ఉంటుందని, కులమతాలకు అతీతంగా అన్ని వర్గాల యువత ఎంతో భక్తి శ్రద్ధలతో గణపతి మహోత్సవాల్లో ఉత్సాహంగా పాల్గొంటారని రాష్ట్ర జనసేన పార్టీ కార్యదర్శి నాయబ్ కమాల్ అన్నారు. ఆధ్యాత్మిక చింతనతో ఆరోగ్యకరమైన సమాజాన్ని స్థాపించవచ్చని ఆయన పేర్కొన్నారు. వినాయకచవితి మహోత్సవాలను పురస్కరించుకొని శనివారం బాలాజీ నగర్లో జరిగిన వేడుకల్లో జిల్లా జనసేన పార్టీ అధికార ప్రతినిధి ఆళ్ళ హరితో కలిసి అయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా గరికతో అలంకరించిన గణనాధునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా నాయబ్ కమాల్ మాట్లాడుతూ దైవారాధన అనేది ప్రతీ ఒక్కరి జీవితంలో ఒక భాగం కావాలని ఆకాంక్షించారు. ప్రస్తుతం దైనందీనా జీవితంలో ఎదురవుతున్న ఒత్తిడులను తట్టుకునేందుకు ప్రతీ రోజు కొన్ని నిముషాలన్నా భగవన్నామ స్మరణలో మనసుని లగ్నం చేయాలని జిల్లా అధికార ప్రతినిధి ఆళ్ళ హరి అన్నారు.. కార్యక్రమంలో జిల్లా జనసేన ప్రధాన కార్యదర్శి నారదాసు ప్రసాద్, తోట కార్తీక్, హరీష్, మాదాసు శేఖర్, జడా సురేష్, సుధా పిచ్చయ్య, శిరసాని వెంకట్రావు, తుమ్మల నరసింహ, చందనపు నాగరాజు, అశోక్, దన్నాన శ్రీను, సలాం తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కార వేదిక రేపు రద్దు

**గుంటూరు, మేజర్ న్యూస్ :** గుంటూరు జిల్లాలో ప్రతి సోమవారం నిర్వహించే ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రెస్సల్ సిస్టమ్) కార్యక్రమాన్ని సోమవారం మీలాద్ ఉన్ నబీ పండుగ సందర్భంగా తాత్కాలికంగా రద్దు చేసినట్లు గుంటూరు జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ శనివారం తెలిపారు.. కనుక గుంటూరు జిల్లా నుంచి సదూర పరిసర ప్రాంతాల నుండి వచ్చేవారు నగర పరిదిలో వివిధ ప్రాంతాల నుండి వచ్చేవారు ఈ విషయాన్ని గమనించ వలసినదిగా తెలియజేస్తున్నాము.




## మెకానిక్‌లు, నిర్మాణ రంగ కార్మికులకు ఎల్లప్పుడూ అండగా ఉంటాం : ఎమ్మెల్యే జీవీ






### శివశక్తి ఫౌండేషన్ ఆధ్వర్యంలో బైక్ మెకానిక్‌లకు టూల్ కిట్ల పంపిణీ

**వినుకొండ, మేజర్ న్యూస్ :** మెకానిక్‌లు, నిర్మాణరంగ కార్మికులకు ఎల్లప్పుడూ అండగా ఉండి వారికి గౌరవప్రదమై జీవితం అందించడమే లక్ష్యంగా పనిచేస్తామనీ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయ్నులు అన్నారు. కష్టపడి పనిచేసే ప్రతికుటుంబం సంతోషంగా ఉండాలని, అందులో తమవంతు సాయం ఉండడం ఎంతో సంతృప్తినిచ్చే విషయంగా భావిస్తానన్నారు. పట్టణంలోని ఎంఎల్ఏ జీవి కార్యాలయంలో శనివారం పెద్దసంఖ్యలో బైక్ మెకానిక్‌లకు టూల్ కిట్లు పంపిణీ కార్యక్రమం ఏర్పాటు చేశారు. శివశక్తి ఫౌండేషన్ ద్వారా నవ్యాంధ్ర టూ వీలర్స్ మెకానిక్ వెల్ఫేర్ అసోసియేషన్‌కు చెందిన 120 మంది బైక్ మెకానిక్‌లకు 120 టూల్ కిట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు, మక్కెన మల్లికార్జునరావు ముఖ్య , విశిష్ట అతిథులుగా పాల్గొని మెకానిక్‌లకు టూల్ కిట్లు అందించారు. అనంతరం మాట్లాడిన ఎమ్మెల్యే జీవీ విజయవాడలో వరద ఉద్ధృతికి వేలాది వాహనాలు దెబ్బతిన్నాయని, వాటికి మరమ్మతులు చేయడానికి మెకానిక్‌లు సరిపోవడం లేదని, ఇలాంటి తరుణంలో నవ్యాంధ్ర టూ వీలర్స్ మెకానిక్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు స్వచ్ఛందంగా ముందుకొచ్చి అక్కడకు వెళ్లి బైక్‌లకు ఉచిత మరమ్మతులు చేస్తామనడం సంతోషంగా ఉందన్నారు. వారు భవిష్యత్తులో ఇదే తరహా సేవాభావంతో ముందుకెళ్లాలని కోరుకుంటున్నానని, తన అండదండలు ఎల్లప్పుడూ యువతకు ఉంటాయన్నారు. విజయవాడ వరద సహాయక చర్యల్లో పాల్గొని విశేష సేవలందించిన వినుకొండ పురపాలక కమిషనర్, సిబ్బందిని కూడా ఈ వేదిక ద్వారా జీ.వీ ఆంజనేయులు అభినందించారు. కమిషనర్ సుభాష్ చంద్రబోస్‌ను శాలువాతో సత్కరించారు. అనంతరం మాట్లాడుతూ తెలుగుదేశం కూటమి ప్రభుత్వం వచ్చిన 3 నెలల్లోనే సీఎం చంద్రబాబును అడిగి వినుకొండ ఘాట్ రోడ్ నుంచి షాదీఖానా, తితిదే కల్యాణ మండపానికి రూ. 3 కోట్లు, రామలింగేశ్వరస్వామి గుడి నిర్మాణానికి రూ. 2 కోట్లు సాధించుకోవడం జరిగిందన్నారు. ప్రతి ఇంటికీ ప్రతిరోజూ మంచినీరు ఇవ్వాలన్నదే లక్ష్యమని స్పష్టం చేశారు. అర్హులైన ప్రతిఒక్కరికీ ఇల్లు ఇస్తామని, రాష్ట్రంతో పాటు వినుకొండలో ఇల్లులేని పేదలు ఉండకూడదన్నదే సీఎం చంద్రబాబు, తన సంకల్పమని వెల్లడించారు. అలానే తెదేపా ప్రభుత్వం వచ్చిన తర్వాత గంజాయి, గుట్కాను పూర్తిగా నియంత్రించాలని పోలీస్ శాఖకు ఆదేశాలిచ్చారని, యువత వ్యసనాల బారిన పడకుండా పటిష్ట చర్యలు తీసుంటామన్నారు. చిన్న కుటుంబమైనా ఆనందంగా ఉండాలంటే దురాలవాట్లు, వ్యసనాలకు లోనుకాకూడదని సూచించారు. ప్రతి కుటుంబం బాగుంటే సమాజం బాగుటుందన్నారు. ఇల్లు లేని పేదలకు ప్రభుత్వం ద్వారా చేతనైనంత వరకు సాయం చేస్తామన్నారు. భవిష్యత్తులో ఆటోనగర్‌కు సాయం చేస్తామని, ప్రభుత్వ స్థలం దొరికినప్పుడు ఆటోనగర్ ఫేజ్-2ను కూడా పరిశీలనలోకి తీసుకుంటామని చెప్పారు. బైక్ మెకానిక్‌లకు టూల్ కిట్లు పంపిణీ చేసినందుకు చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ సందర్భంగానే నవ్యాంధ్ర టూ వీలర్స్ మెకానిక్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు మాట్లాడుతూ గతంలో తమకు ఇచ్చిన మాట ప్రకారం టూల్ కిట్లు పంపిణీ చేసి ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు మాట నిలబెట్టుకున్నారని, అందుకు ఆయనకు రుణపడి ఉంటామని సంతోషం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో రాష్ట్ర టిడిపి కార్యదర్శి షమీంఖాన్ ,పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పఠాన్ అయిబ్ ఖాన్, టిడిపి నాయకులు పత్తి పూర్ణచంద్రరావు గోల్డ్ కరిముల్లా, చికెన్ బాబు, అజీజ్, అక్బర్ బాషా, జనసేన పార్టీ నాయకులు యూసఫ్ బైక్ మెకానిక్ యూనియన్ల నాయకులు మెకానికులు పాల్గొన్నారు.

## సికింద్రాబాద్ రైళ్ళు పెద్దకూరపాడులో ఆపాలి : గ్రామస్తులు

### ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్‌కు వినతి



**పెద్దకూరపాడు మేజర్ న్యూస్ :** రేపల్లె-సికింద్రాబాద్ పాస్టు పాసింజర్, పల్నాడు ఎక్స్‌ప్రెస్ రైళ్ళకు పెద్దకూరపాడు రైల్వే స్టేషన్‌లో స్టాప్ కల్పించాలని స్థానికులు పెద్దకూరపాడు శాసనసభ్యులు భాష్యం ప్రవీణ్‌కు వినతి పత్రాన్ని శనివారం అందించారు. ట్రెజరీ కార్యాలయ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేసేందుకు విచ్చేసిన ప్రవీణ్‌కు అభ్యుదయ రచయితలసంఘం రాష్ట్ర కార్యదర్శి కె.శరచ్చంద్రజ్యోతి శ్రీ, జిల్లా రైతుసంఘం సహాయ కార్యదర్శి దర్శి శేషారావు, సి.పి.ఐ. నాయకులు మునగోటి శ్రీనివాస్, గ్రామ సర్పంచ్ జి.రాజు, తెలుగు దేశం నాయకులు, అర్తిమళ్ళ రమేష్, బెల్లంకొండ రామగోపాలరావు, భాష్యం, ఆంజనేయులు, వడ్లమూడి అప్పారావు, గల్లా బాబు, ముంతాజ్ తదితరులు వినతి పత్రాన్ని అందజేశారు. తనవంతు ప్రయత్నం చేస్తానని ఎమ్మెల్యే ప్రవీణ్ హామీ ఇచ్చారు.

## పల్నాడు జిల్లా ఎస్పీని కలిసిన నాగసరపు



**నరసరావుపేట, మేజర్ న్యూస్ :** ఉమ్మడి గుంటూరు జిల్లా నరసరావుపేట మాజీ మున్సిపల్ చైర్ పర్సన్, ఎస్ఎస్ఎన్ కళాశాల కరస్పాండెంట్ అండ్ సెక్రటరీ నాగసరపు సుబ్బరాయ గుప్తా శనివారం పల్నాడు జిల్లా ఎస్పీ కంచె శ్రీనివాసరావును మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన్ను దుస్సాలువాతో సన్మానించి మొమెంటోతో సత్కరించారు.

# విజయవాడలో వరద సహాయక చర్యలు పూర్తి

### నగర కమిషనర్ శ్రీనివాసులు వెల్లడి

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య. బ్యూరో**

విజయవాడలో వరద సహాయక చర్యలు విజయవంతంగా పూర్తి చేశామని శుక్రవారం తెలిపిన డివిజన్ పర్యవేక్షణ అధికారి గుంటూరు నగర కమిషనర్ పులి శ్రీనివాసులు శనివారం చెప్పారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు వివిధ మున్సిపాలిటీల కమిషనర్లు, పారిశుధ్య కార్మికుల సహకారంతో 62వ డివిజన్లో సహాయక చర్యలు విజయవంతంగా పూర్తి చేశామన్నారు. వరద సహాయ చర్యలో భాగంగా పురపాలక శాఖ మంత్రి నారాయణ గారు, ప్రత్యేక అధికారి కన్నబాబు, రాష్ట్ర పురపాలక పట్టాణభివృద్ధి శాఖ స్పెషల్ సిఎస్ అనిల్ కుమార్ సింఘాల్ రాష్ట్ర




పురపాలక సంచాలకులు హరి నారాయణయన్, వార్డు ప్రత్యేక అధికారి గంధ చంద్రుడు, పలు సీనియర్ ఐఏఎస్ అధికారుల సూచనలు సలహాల మేరకు వరద బాధిత ప్రాంత ప్రజలకు మెరుగైన సేవలందించా మన్నారు. వరదలతో తీవ్ర అతలాకుతలమైన డివిజన్లో ప్రజలకు అండగా నిలిచి, డివిజన్ సాధారణ స్థాయికి తీసుకురావడంలో కృషి చేసిన ప్రజారోగ్య కార్మికులు, కమిషనర్లు , ఇతర సిబ్బందికి ప్రత్యేక అభినందనలు తెలిపిన కమిషనర్లిబాధ్యత ప్రజలకు అన్ని విధాల అండగా నిలిచిన దాతలకు ధన్యవాదాలు తెలిపిన కమిషనర్ వరదల వలన ఇబ్బంది పడుతున్న ప్రజలకు అండగా నిలిచినందుకు ఎంతో సంతృప్తి కలిగిందన్నారు.

# 3 నెలల్లో 400 కొత్త బస్సులు కొన్న ఘనత కూటమి ప్రభుత్వానిది : ఎమ్మెల్యే జీవీ



**వినుకొండ, మేజర్ న్యూస్ :** అధికారంలోకి వచ్చిన మూడు నెలల్లోనే ఆర్టీసీకి 400 కొత్తబస్సులు కొన్ని ఘనత కూటమి ప్రభుత్వానికే చెందుతుందనీ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు అన్నారు. కొత్తబస్సులతో పాటు బస్టాండ్‌ల ఆధునీకరణపై కూడా దృష్టి పెట్టి ప్రజారవాణకు కొత్తరూపు కల్పిస్తున్నందుకు ముఖ్య మంత్రి చంద్రబాబుకి ధన్యవాదాలు తెలియజేస్తున్నా మన్నారు. రాయల సీమకు ముఖద్వారంగా ఉన్న వినుకొండ ఆర్టీసీ డిపోను అన్ని హంగులతో ఆధునికంగా తీర్చిదిద్ద బోతున్నా మన్నారు. విను కొండ ఆర్టీసీ డిపో పరిధిలో రెండు కొత్త బస్సులను శనివారం ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు ప్రారంభించారు. వినుకొండ- హైదరాబాద్ సూపర్ లగ్జరీ, వినుకొండ-విజయవాడ ఎక్స్‌ప్రెస్ బస్సులుకు జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం మాట్లాడిన ఆయన రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత ఆర్టీసీలో నూతన శకం ప్రారంభమైందని అందుకు తగినట్లే ప్రయాణికులకు మరింత మెరుగైన సౌకర్యాలు కల్పించాలని ఆర్టీసీ అధికారులను కోరారు. గత వైకాపా ప్రభుత్వం ఒక్క బస్సు కొనుగోలు చేయలేదని, కూటమి ప్రభుత్వం ఏర్పడిన 3 నెలల్లోనే వందలాది ఆధునాతన సౌకర్యాలున్న బస్సులను ఆర్టీసీలో ప్రవేశపెట్టడం మార్పుకి నిదర్శనమన్నారు. వైసీపీ ఐదేళ్ల పాలనలో నిత్యం ప్రయాణించే 40 లక్షలమందికి డొక్కు బస్సులు తిప్పి ప్రయాణికుల ముప్పు తిప్పలు పెట్టారనీ ఈ సందర్భంగా గుర్తు చేశారు ఎమ్మెల్యే జీవీ. జగన్ హయాంలో రద్దు చేసిన పల్లెవెలుగు సర్వీసుల పునరుద్ధరణతో పాటు కొత్తసర్వీసులతో ప్రజలకు ఎంతో మేలు జరుగుతు ందని తెలిపారు. సీతారాంపురం తండాకు బస్సు సర్వీసును ఏర్పాటు చేశామన్నారు. పేదలకు ఎక్కడ బస్సు సర్వీసు అవసరమైతే అక్కడ ఆర్టీసీ సేవలను మెరుగ్గా అందిస్తామన్నారు. ప్రయాణికులకు మెరుగైన సేవలందిస్తూ సంస్థను లాభాలబాట పట్టించాలని సూచించారు. నూతన బస్సులతో వినుకొండ డిపో కళకళలాడుతోందని సంతోషం వ్యక్తం చేశారు. ఆర్టీసీలో ఇంకా మార్పులు వస్తాయని, ప్రయాణికులకు బ్రహ్మాండమైన సౌకర్యాలు ఉండే విధంగా మోడరన్ బస్టాండ్ నిర్మాణాన్ని చేపడతామని ప్రకటించారు. ఇప్పటికే ఆ విషయమై రవాణాశాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డితో మాట్లాడానని, ఆయన కూడా సూచనప్రాయంగా ఒప్పుకున్నారని, కచ్చితంగా బస్టాండ్ నిర్మాణం చేపడదామన్నారు. సీఎం చంద్రబాబు, మంత్రి రాంప్రసాద్‌రెడ్డి సహకారంతో భవిష్యత్తులో కొత్త బస్టాండ్ నిర్మాణాన్ని పూర్తి చేస్తామన్నారు. త్వరలోనే ఇంద్ర బస్సు సర్వీసులను కూడా తీసుకొస్తామని, చెన్నైకు కూడా సర్వీసును ప్రారంభిస్తామన్నారు. అనంతరం డిపోమేనేజర్ కోటేశ్వరరావు నాయక్ మాట్లాడుతూ రాష్ట్రంలో నూతన ప్రభుత్వం ఏర్పడ్డాక వినుకొండ డిపోకు 16 కొత్త బస్సులు వచ్చాయన్నారు. 7 సూపర్ లగ్జరీలు, 6 ఎక్స్‌ప్రెస్‌లు, 3 పల్లె వెలుగు బస్సులు అందించారన్నా రు. ఇంద్ర బస్సులు కూడా వచ్చాయని, రిజిస్ట్రేషన్ పూర్తికాక గ్యారేజీలో ఉన్నాయని, త్వరలో వాటినీ ప్రయాణికులకు అందుబాటులోకి తీసుకొస్తామన్నారు. ఇంకా కొన్ని కొత్త బస్సులు రావాల్సి ఉందని, 15 ప్రైవేట్ బస్సులు రావాలని, ఈ నెలాఖరు నాటికి అవీ సేవల్లోకి వస్తాయన్నారు. కొత్తబస్సుల రాకతో ఇకపై విజయవాడకు 15 నిమిషాల కాల వ్యవధితో దాదాపు 31 బస్సులు తిప్పడానికి అవకాశం ఉందన్నారు. స్థానిక ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు సహకారంతో డిపోను మరింత అభివృద్ధి చేస్తామన్నారు. ఎమ్మెల్యే ప్రోత్సాహకంతో నూతన బస్టాండ్ నిర్మాణం కూడా జరగాలని కోరుకుం టున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో పట్టణ టిడిపి అధ్యక్షుడు పఠాన్ అయిబ్ ఖాన్. పత్తి పూర్ణచందర్రావు, పెమ్మసాని నాగేశ్వరరావు, సౌదాగర్ జానీ భాష. చికెన్ బాబు, గోల్డ్ కరిముల్ల, బోడెపుడి రామారావు,పలు ఆర్టీసీ యూనియన్ లు నాయకులు, పాల్గొన్నారు.

## ఘనంగా ఈసీసీఈ డే సెలబ్రేషన్స్ : సిడిపిఓ అనురాధ



**వినుకొండ, మేజర్ న్యూస్ :** ఉప్పరపాలెంలో ఈసీసీఈ డే వేడుకలు అంగన్వాడీ కేంద్రాలలో జరుపుకోవడం శుభసూచికమని ఐసిడిఎస్ వినుకొండ ప్రాజెక్ట్ సిడిపిఓ ఎం.అనురాధ అన్నారు. వినుకొండ మండలంలోని నరగాయపాలెం సెక్టార్ పరిధిలోని ఉప్పరపాలెం గ్రామంలో పౌష్టికాహార మాసోత్సవాలు అంగన్వాడి కేంద్రంలో ఏర్పాటు చేయడం జరిగిందినీ, తల్లులకు రోజు అంగన్వాడి సెంటర్లో జరిగే ప్రీ స్కూల్ కార్యక్రమాల గురించి వివరించడం జరిగింది నీ, అంగన్వాడి కేంద్రాలలో జరుగుతున్న కార్యక్రమాల గురించి ప్రతి ఒక్కరికి తెలియాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని ఆమె తెలిపారు.బాలింతలకు తల్లిపాలు బిడ్డకు పట్టే విధానం గురించి వివరించడం జరిగింది తర్వాత పౌష్టికాహార మాసోత్సవాల కార్యక్రమం జరిపి తక్కువ ఖర్చుతో ఎక్కువ పోషకాలు కలిగిన ఆహార పదార్థాల గురించి వివరించడం జరిగింది. పౌష్టికాహార మాసోత్సవాల ర్యాలీ నిర్వహించి తల్లులతో గ్రామ కూడలి నందు మానవహారం నిర్వహించి గర్భవతులు బాలింతల ఇళ్లకు వెళ్లి గృహ సందర్శన జరిపి కార్యక్రమంలో సూపర్వైజర్ ఎమ్ నాగరాజుకుమారి అంగన్వాడీ టీచర్స్ టి సుజాత కే ఆరోగ్యం ఏఎన్ఎం అంజలి ఎం సామ్రాజ్యం ఆశాలు ఎం శ్రీదేవి వై శైలజ డి లీలావతి బాలింతలు గర్భిణీలు చిన్నారుల పల్లులు తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ కార్మికుల సేవలు అభినందనీయం: సుభాష్ చంద్రబోస్



**వినుకొండ, మేజర్ న్యూస్ :** మునిసిపాలిటీకి చెందిన ప్రజారోగ్య కార్మికులకు మున్సిపల్ కమిషనర్ సుభాష్ చంద్రబోస్ హృదయపూర్వక అభినందనలు తెలిపారు. వరదలతో చిగురు టాకులా వణికిన విజయవాడ నగరాన్ని శుభ్రపరిచే ప్రయత్నాలలో చెత్తను తొలగించడం, బహిరంగ ప్రదేశాలలో క్రిమిసంహారము చేయడం, పారిశుద్ధ్య సౌకర్యాలను పునరుద్ధరించడం వంటి వాటిపై కార్మికులు చేసిన అవిశ్రాంతమైన కృషి, వ్యాధుల వ్యాప్తిని అరికట్టడంలో, ప్రభావిత వర్గాల శ్రేయస్సును నిర్ధారించడంలో కీలకపాత్ర పోషించిన కార్మికుల ప్రయత్నాలను అభినందిస్తూ, విజయవాడ ప్రజలకు చేసిన అమూల్యమైన సేవలకు పారిశుధ్య కార్మికులకు ధన్యవాదాలు తెలుపుతూ, అదే స్ఫూర్తితో వినుకొండ ప్రజానీకానికి సేవలు అందించాలి అని ఆయన కోరారు. చిరు బహుమతులను అందించిన వినుకొండ మునిసిపల్ కమీషనర్ సుభాష్ చంద్రబోష్ కష్టపడి పనిచేసే వారికి ఎల్లప్పుడూ గుర్తింపు ఉంటుందని వారిని అభినందిస్తూ చిరుకానుకులందు చేయడం ఆనందంగా ఉందని ఆయన తెలిపారు. వినుకొండ మున్సిపాలిటీ ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దేందుకు ప్రణాళికలు సిద్ధం చేసుకుంటున్నామని వాటికి ప్రతి ఒక్క మున్సిపల్ కార్మికుని సహాయ సహకారాలు అవసరమని ఆ దిశగా ప్రతి ఒక్కరు సహకరించాల్సిందిగా ఆయన కోరారు.

## నిందితులను అరెస్టు చేయాలంటూ అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన



**పెదకూరపాడు, మేజర్ న్యూస్ :** పెదకూరపాడు మండల పరిధిలోని లగడపాడు గ్రామంలో అక్రమ కేసులను నిరసిస్తూ అంబేద్కర్ విగ్రహం ఎదుట ఎస్సీ లు రోడ్డుపై నిరసన తెలిపారు.ఈ కార్యక్రమంలో పల్నాడు జిల్లా దళిత జై భీమ సంఘం నాయకులు కృష్ణ పాల్గొని మాట్లాడుతూ గత వారంలో వినాయకుడి విగ్రహం ఊరేగింపు కాలనీ వైపు వచ్చి వివాదాలకు దారి తీసిన వైనంలో దోషులను పోలీసులు అరెస్టు చేయలేదని అక్రమంగా 17 మంది ఎస్సీలపై తప్పుడు కేసులు పెట్టడం పై మండిపడ్డారు.నిందితులను అరెస్టు చేయాలంటూ నిరసన తెలిపారు.దర్యాప్తు చేపట్టి కేసు నమోదు చేస్తామని ఎస్ఐ అన్నారు.

## గుంటూరులో డ్రైన్‌లపై ఆక్రమణలు తొలగింపు ప్రారంభం

### కమిషనర్ శ్రీనివాసులు వెల్లడి

**గుంటూరు, మేజర్ న్యూస్ :** గుంటూరు నగరంలో వర్షం నీరు డ్రైన్లలోకి మాత్రమే వెళ్ళాలని, డ్రైన్ల మీద ఆక్రమణల తొలగింపు ప్రారంభించామని నగరపాలక సంస్థ కమిషనర్ పులి శ్రీనివాసులు శనివారం తెలిపారు. కమిషనర్ కొత్తపేట ఓల్డ్ క్లబ్ రోడ్, రైలుపేట, పొత్తూరి వారి తోట, గుంటూరువారి తోట తదితర ప్రాంతాల్లో పర్యటించి, డ్రైన్ల ఆక్రమణలు గమనించి, తొలగింపు పనులపై క్షేత్ర స్థాయి అధికారులకు తగు ఆదేశాలు జారీ చేశారు.

## 115 జీవోను రద్దు చేయాలి



**సత్తెనపల్లి రూరల్, మేజర్ న్యూస్ :** 115జీవోను రద్దు చేయాలని కోరుతూ సత్తెనపల్లి ఏరియా వైద్యశాలలోని స్టాఫ్ నర్సులు శనివారం ఏరియా వైద్యశాలలో ఆందోళన చేశారు. ఎన్నో సంవత్సరాలుగా కాంట్రాక్టు ఔట్సోర్సింగ్ విధానంలో పనిచేస్తున్న స్టాప్ నర్సులనుకాదని ఏఎన్ఎం లకు పదోన్నతులు కల్పిస్తూ విడుదల చేసిన జీవోను రద్దు చేయా లన్నారు. జీవో వల్ల తమ భవిష్యత్తులో రెగ్యులర్ అయ్యే పరిస్థితి కనిపించడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. సకాలంలో ప్రభుత్వం ఉన్నతాధి కారులు స్పందించకపోతే ఆందోళన ఉద్యమం చేస్తామని హెచ్చరించారు. రెగ్యులర్ స్టాఫ్ నర్సులు ఇతర ఆరోగ్య సిబ్బంది వారికి మద్దతు తెలిపారు. నర్సింగ్ సూపరింటెండెంట్ రాధా, హెడ్‌నర్సు బంగారుపాప, నర్సింగ్ సిబ్బంది మద్దతు తెలిపారు.

# బాలినేనితో మాజీ మంత్రి రజిని చర్చలు

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

అసెంబ్లీ ఎన్నికల్లో అధికారానికి దూరమైన వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్‌ను ఆ పార్టీలోని అసంతృప్తి నేతలు తీసుకుంటున్న నిర్ణయాలతో ఒక పట్టాన కుదురుగా ఉండనివ్వడం లేదు. తాజాగా ఒంగోలు మాజీ ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి వ్యవహారం ఆ పార్టీలో కాకరేపుతోంది. వైసీపీని వీడేందుకు ఆయన నిర్ణయించుకున్నారనే ఓ ప్రచారం అయితే వాడి వేడిగా నడుస్తుంది. అందులోభాగంగా హైదరాబాద్‌లోని తన నివాసంలో ఒంగోలు నగర పాలక సంస్థకు చెందిన వైసీపీ కార్పొరేటర్లతో బాలినేని సమావేశమయ్యారు. ఈ సందర్బంగా తన భవిష్యత్తు కార్యాచరణను కార్పొరేటర్లతోపాటు తన ముఖ్య అనుచరులకు ఈ సందర్భంగా బాలినేని వివరించారు. దీంతో బాలినేనితో రాయబారం నెరపడానికి మాజీ మంత్రి విడదల రజినీతోపాటు సతీష్ రెడ్డిని పార్టీ అధినేత వైఎస్ జగన్ రంగంలోకి దింపారు. దీంతో శనివారం హైదరాబాద్‌లోని బాలినేని నివాసంలో ఆయనతో వారిద్దరు చర్చలు జరుపుతున్నారని సమాచారం. మరోవైపు బుధవారం సాయంత్రం తాడేపల్లిలో మాజీ సీఎం వైఎస్ జగన్‌తో బాలినేని శ్రీనివాసరెడ్డి సమావేశమైనట్లు ఓ ప్రచారం అయితే జరుగుతుంది. ఈ సందర్భంగా ప్రకాశం జిల్లా అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టాలంటూ బాలినేనిని వైఎస్ జగన్ కోరగా.. అందుకు ఆయన తిరస్కరించినట్లు తెలుస్తుంది. ఈ సందర్భంగా పార్టీ అధికారంలో ఉండగా.. తనను పక్కన పెట్టిన తీరును పార్టీ అధినేత వైఎస్ జగన్ ముందు బాలినేని ఉంచినట్లు సమాచారం. గతంలో పక్కన పెట్టి.. పార్టీకి ప్రతిపక్ష హోదా సైతం దక్కించుకోలేని వేళ.. తనకు జిల్లా అధ్యక్ష బాధ్యతలు ఎలా అప్పగిస్తారంటూ తన అసంతృప్తిని మాజీ సీఎం వైఎస్ జగన్ ఎదుట బాలినేని వెళ్లగక్కినట్లు తెలుస్తుంది. పార్టీ వీడాలని తాను కృత నిశ్చయంతో ఉన్నట్లు ఈ భేటీలో వైఎస్ జగన్ ఎదుట బాలినేని కుండ బద్దలు కొట్టారని ఓ ప్రచారం సైతం ఉమ్మడి ప్రకాశం జిల్లాలో జోరుగా సాగుతుంది. ఈ నేపథ్యంలో విడదల రజినీతోపాటు సతీష్ రెడ్డిని బాలినేనితో చర్చించేందుకు రాయబారానికి పంపినట్లు సమాచారం.

## టిడిపి నాయకుడు కారు అద్దాలు ధ్వంసం






**ఈపూరు, మేజర్ న్యూస్ :** మండలంలోని కొండ్ర ముట్ల గ్రామంలో టిడిపి నాయకుడు ఉయ్యాల ఆంజనేయులు కారు అద్దాలను గుర్తుతెలియని దుండగులు శుక్రవారం రాత్రి పగలగొట్టారు. ఆంజనేయులు చెప్పిన వివరాల ప్రకారం శుక్రవారం రాత్రి బయటికి వెళ్లి వచ్చి కారును తన ఇంటి ముందు పెట్టి ఉంచానన్నారు. శనివారం ఉదయం నిద్ర లేచి చూడగా కారు వెనుకవైపు అద్దాలు పాలుగొట్టి ఉన్నాయన్నారు.అద్దాల పైన ఎమ్మెల్యే జీవి తాలూకా,సీఎం చంద్రబాబు నాయుడు ఫోటోలను చూసి ఓర్వలేక అద్దాలను పగలగొట్టినట్లు ఆంజనేయులు అనుమానం వ్యక్తం చేశాడు. ఈపూరు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినట్లు ఆయన తెలియజేశారు.

## దొండపాడులో పోషకాహార మాసోత్సవాలు




**వినుకొండ, మేజర్ న్యూస్ :** మండలంలోని దొండపాడు గ్రామంలో గల కొత్తపాలెం సెక్టర్లు దొండపాడు అంగన్‌వాడీ సెంటర్ నందు పోషకాహార మాసోత్సవాలు నిర్వహించడం జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఐసిడిఎస్ ప్రాజెక్ట్ వినుకొండ సిడిపిఓ ఎం.అనురాధ ఆధ్వర్యంలో మాసోత్సవాలలో గ్రామంలో ర్యాలీ నిర్వహించి ఆమె మాట్లాడుతూ గర్భవతులకు బాలింతలకు కిశోర బాలికలకు మునగాకు ఆకుకూరలు చిరుధాన్యాలు పోషకాహార విలువలు గురించి మాట్లాడారు. అదేవిధంగా తల్లి పేరుతో ఒక మొక్క దాటించడం వాటి యొక్క ప్రయోజనాలు తెలిపారు. కార్యక్రమానికి మరో ఐసిడిఎస్ సూపర్వైజర్ జి.శేష కుమారి స్కూల్ హెచ్ఎం జే.వి.శ్రీనివాసరావు స్కూల్ మాస్టర్స్ మధు కోటేశ్వరరావు ఏఎన్ఎం రత్నకుమారి, ఆశా కార్యకర్తలు, అంగనవాడి కార్యకర్తలు వై.కృష్ణకుమారి, టి.జ్యోతి, ఎం.గురవమ్మ, ఆయమ్మలు పాల్గొన్నారు. ప్రీ స్కూల్‌కి సంబంధించిన ఆరు రకాల అభివృద్ధిలు గురించి చర్చించారు. కార్యక్రమంలో తల్లిదండ్రులు, గర్భిణీలు బాలింతలు లబ్ధిదారులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎస్.టి.యు. ఉత్తమ ఉపాధ్యాయ పురస్కార వేడుకలు



**మాచవరం, మేజర్ న్యూస్ :** మాచవరం మండల కేంద్రములో రాష్ట్రోపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో మండలంలోని 15 మంది ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులను ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికచేసి సత్కరించటం జరిగింది... ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన అభినందన సభలో జిల్లా ఎస్. టి .యు .అధ్యక్షులు ఎల్.వి. రామిరెడ్డి మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తిలో అంకిత భావంతో పనిచేసే వారిని గుర్తించి గౌరవిస్తే వారికి మరింత ప్రోత్సాహం అందించటంతో పాటు, మిగిలిన ఉపాధ్యాయులకు కూడా స్ఫూర్తిదాయకంగా ఉంటుందని పేర్కొన్నారు.స్వచ్ఛంద సంస్థలు, ప్రభుత్వ యంత్రాంగం ద్వారా గుర్తింపు వచ్చినా, రాకున్నా ప్రతి ఒక్క ఉపాధ్యాయులు వెనుక బడిన పల్నాడు జిల్లాలో ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి కోసం , విద్యార్థులకు మంచి భవిష్యత్తు అందించటం కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు.మాచవరం మండల విద్యాశాఖాధికారి 2 డి.శ్రీధర్ మాట్లాడుతూ ఉపాధ్యాయులు పాఠశాలల్లో అడ్మిషన్లు పెరిగే విధంగా బాధ్యతగా పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జడ్పీ.హెచ్.ఎస్. మాచవరం ప్రధానోపాధ్యాయులు కె.ఎస్.ఎస్.సురేష్ బాబు, ఎస్.టి.యు. పల్నాడు ఏరియా కార్యదర్శి కుంభా రామలింగయ్య, రాష్ట్ర కౌన్సిలర్ ఎం.వి.రామిరెడ్డి, మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కురాకుల వెంకటేశ్వర్లు, కాంద్రగుంట రాంబాబు, జిల్లా కౌన్సిలర్ లు దానం వెంకట కృష్ణ, జిల్డి విజయ ప్రసాద్, దేవసేన వల్లి కుమారి వివిధ పాఠశాలల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు. అనంతరం 15 మంది ఉత్తమ ఉపాధ్యాయులను మెమెంటో, ప్రశంసాపత్రాలతో ఘనంగా సత్కరించారు.

## జనసేన పార్టీ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం..



**నరసరావుపేట, మేజర్ న్యూస్ :** లింగంగుంట్ల గ్రామములోని వినాయకుని మండపంలో జనసేన పార్టీ మండల నాయకులు అప్పిశెట్టి లక్ష్మీనారాయణ, కృష్ణంశెట్టి ఏడుకొండలు, మహేష్, నక్క వెంకట్రావు, ఆధ్వర్యంలో సుమారు వెయ్యి మందికి అన్నదాన కార్యక్రమంను శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి, నరసరావుపేట ఇంచార్జి సయ్యద్ జిలాని, నరసరావుపేట రూరల్ సిఐ పసుపులేటి రామకృష్ణ విచ్చేసి అన్నదాన కార్యక్రమంను నిర్వహించారు. అన్నం పరబ్రహ్మ స్వరూపమని, తమని ఈ కార్యక్రమానికి ఆహ్వానించిన జన సైనికులకి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.

# పెదకూరపాడులో ఉప ఖజానా భవన నిర్మాణానికి శంకుస్థాపన

**పెదకూరపాడు, మేజర్ న్యూస్ :** నియోజకవర్గ మండల కేంద్రమైన పెదకూరపాడులో శనివారం నిర్వహించిన పలు కార్యక్రమాల్లో ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ పాల్గొన్నారు. పెదకూరపాడులో నూతనంగా నిర్మించనున్న ఉప ఖజానా(సబ్ ట్రెజరీ) కార్యాలయ భవన నిర్మాణానికి ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ శంకుస్థాపన చేశారు. కోటి ఎనిమిది లక్షల రూపాయల వ్యయంతో మండల కేంద్రంలోని ఎమ్మార్వో కార్యాలయం వద్ద ఉప ఖజానా కార్యాలయ నూతన భవనాన్ని నిర్మించనున్నారు. నూతనంగా నిర్మించనున్న భవనానికి ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ అధికారులు,స్థానిక నాయకులతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఉద్యోగులు ఎన్నో ఏళ్లుగా ఎదురు చూస్తున్న నూతన భవన నిర్మాణానికి శంకుస్థాపన చేయడం సంతోషకరంగా ఉందన్నారు. రానున్న రోజుల్లో నియోజకవర్గ అభివృద్ధికి పూర్తి స్థాయిలో కృషి చేస్తామన్నారు. వచ్చే మార్చి నాటికి భవన నిర్మాణాన్ని పూర్తి చేసి అందుబాటులోకి తెచ్చేలా చర్యలు తీసుకుంటామన్నారు. అనంతరం పెదకూరపాడు మిట్ట గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వినాయక నిమజ్జనం సందర్భంగా నిర్వహించిన ప్రత్యేక పూజ కార్యక్రమంలో



పాల్గొని స్వామివారి ఆశీస్సులను తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట అర్తిమల్ల రమేష్, బెల్లంకొండ రామ్ గోపాల్ రావు, భాష్యం ఆంజనేయులు, వడ్లమూడి అప్పారావు, గల్లా బాబు, షేక్ ముంతాజ్ తదితర స్థానిక నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# మంత్రి లోకేశ్ కీలక నిర్ణయం..!

**పదవ తరగతి విద్యార్థులకు బిగ్ రిలీఫ్**
**సీబీఎస్ఈ విద్యార్థులకు ఈ ఏడాది రాష్ట్ర బోర్డు పరీక్షలే**
**అంతర్గత పరీక్షల్లో వచ్చిన ఫలితాల ఆధారంగా నిర్ణయం తీసుకున్న మంత్రి నారా లోకేశ్**
**77వేల మంది పదో తరగతి విద్యార్థులకు రిలీఫ్**

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**



ఏపీలో ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న 77 వేల మంది పదో తరగతి విద్యార్థులకు ఊరట కలిగేలా విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ కీలక నిర్ణయం తీసుకున్నారు. రాష్ట్రంలో సీబీఎస్ఈ అనుబంధ ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న పదవ తరగతి విద్యార్థులకు ఈ ఏడాది రాష్ట్ర బోర్డు పరీక్షలు రాసేందుకు వెలుసుబాటు కల్పించారు. అంతర్గత పరీక్షల ఫలితాల ఆధారంగా మంత్రి లోకేశ్ ఈ నిర్ణయం తీసుకున్నారు. గత వైసీపీ ప్రభుత్వం వెయ్యి పాఠశాలలకు సీబీఎస్ఈ అనుబంధ గుర్తింపు తీసుకుంది. రాష్ట్ర బోర్డు పరీక్షలకు, సీబీఎస్ఈలకు వ్యత్యాసం ఉంటుంది. సీబీఎస్ఈ పరీక్షలకు విద్యార్థులను సన్నద్ధం చేసేందుకు ఉపాధ్యాయులకు శిక్షణ ఇవ్వడంతో పాటు పరీక్షల విధానంలోనూ మార్పులు చేయాలి. గత ప్రభుత్వంలో విద్యాశాఖ అధికారులు నేరుగా సీబీఎస్ఈ విధానం తీసుకొచ్చారు. ఈ నేపథ్యంలో సీబీఎస్ఈ అనుబంధ ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సామర్థ్యాలను తెలుసుకునేందుకు ఇటీవల విద్యాశాఖ పరీక్షలు నిర్వహించింది. ఈ పరీక్షల్లో 64 శాతం మంది ఉత్తీర్ణులు కాలేదు. 326 పాఠశాలలో ఒక్క విద్యార్థి పాస్ కాలేదు. 556 పాఠశాలల్లో 25 శాతం లోపే ఉత్తీర్ణత శాతం నమోదైంది. 66 పాఠశాలల్లో 26 నుండి 50 శాతం మాత్రమే ఉత్తీర్ణులయ్యారు. ఫలితాలు చూస్తే విద్యార్థులు సీబీఎస్ఈ విధానంలో పరీక్షలు రాస్తే ఉత్తీర్ణులు అయ్యే పరిస్థితి లేదు. ఈ విషయాన్ని అధికారులు మంత్రి లోకేశ్ దృష్టికి తీసుకురావడంతో ఈ ఏడాది సీబీఎస్ఈ విద్యార్థులకు రాష్ట్ర బోర్డు పరీక్షలకు అనుమతించాలని నిర్ణయం తీసుకున్నారు.

## అన్నదాన కార్యక్రమాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే నసీర్

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**



శనివారం గుంటూరు తూర్పు నియోజకవర్గంలో పలు చోట్ల జరిగిన అన్నదాన కార్యక్రమాల్లో గుంటూరు తూర్పు ఎమ్మెల్యే మొహమ్మద్ నసీర్ ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి స్వయంగా తన చేతులతో భక్తులకు అన్నం వడ్డించారు. ఈ కార్యక్రమంలో మాట్లాడుతూ ఈరోజు ఉదయం నుండి సుమారు 45 మండపాలను సందర్శించానని ప్రతి మండపంలో భక్తులందరూ ఈ 7 రోజులు ఎంతో భక్తి శ్రద్ధలతో ఆ విగ్నేశ్వరునికి పూజలు నిర్వహించారని నేడు వేల మందికి అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారని ఎమ్మెల్యే నసీర్ అన్నారు. ఆ విగ్నేశ్వరుని కృప ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని ఆ దేవుడిని కోరానన్నారు. మన నవ్యాంధ్ర సృష్టికర్త మనం ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు గారికి ఆ దేవుడు ఆయురారోగ్యాలు ప్రసాదించాలని మనందరం కలిసి ఆ దేవుని ప్రార్థిద్దామని అన్నారు. ఈ కార్యక్ర మంలో చిట్టిబాబు, కార్పొరేటర్ అశోక్, ముప్పవరపు భారతి, గొల్ల ప్రభాకర్, జాగర్లమూడి శ్రీనివాస్, మహంకాళి నరసింహారావు, అల్లం బాజీ, రబ్బాని, హుస్సేన్, చెట్టు కనకారావు, గుడిపల్లి వాణి, సముద్రాల గణేష్, ఎర్ర గోపి నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

# రవి నాయక్ కేసులో పలువురు రిమాండ్

**బొల్లాపల్లి, మేజర్ న్యూస్ :** భర్త మృతి కేసులో ఫిర్యాదు చేసిన రామావత్ అంజలి బాయి గండిగనుముల గ్రామం. బొల్లాపల్లి మండల, పల్నాడు జిల్లా కాగా కేసులో ముద్దాయిల వివరములను పోలీసులు వివరించారు. వీరిని రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు. 1.భూక్యా కాళియా నాయక్ తండ్రి గోగ్యా నాయక్, వయస్సు 60 సం,రాలు /సుగాలి, బ్రిడ్జి తండా, బొల్లాపల్లి మండలం, పల్నాడు జిల్లా, 2. భూక్యా రాములు నాయక్ తండ్రి భూక్యా కాళియా నాయక్. వయస్సు 30 సం,రాలు సుగాలి, బ్రిడ్జి తండా, బొల్లాపల్లి మండలం, పల్నాడు జిల్లా, 3. వడితే రవి నాయక్ తండ్రి వడితే గోవిందు నాయక్, వయస్సు 38 సం,రాలు /సుగాలి, నెహ్రూ, నగర్ తండా, బొల్లాపల్లి మండలం, పల్నాడు జిల్లా,లను అరెస్టు చేసి రిమాండ్ పంపించారు. వివరాలను పరిశీలిస్తే బొల్లాపల్లి మండలం, గండిగనుముల గ్రామానికి చెందిన మృతుడు రామావతు రవి నాయక్ వినుకొండ లోని జయ, వేంకటాద్రి ఆసుపత్రి నందు ఫార్మసిస్ట్ గా పనిచేస్తున్నట్లు. ఇతనికి వివాహమై ఒక కుమారుడు సంతాన మైనట్లు తెలపగా మృతుడు ది. 06/ 07.09.2024న అర్ధరాత్రి బ్రిడ్జి తండా వద్ద కాలువలో పడిపోయాడని తన భార్య ఇచ్చిన ఫిర్యాదు పై మిస్సింగ్ కేసుగా నోమోదు చేయడమైనది, ఆ నీ,తరువాత 08.09.2024 న ఉదయం మృతుడు ప్రకాశం జిల్లా, పుల్లలచెరువు మండలం, సిద్దన్నపాలెం ఎన్ఎస్పి కాలువలో శవమై కనిపించగా, మృతుడు అన్నయ్య రామావతు కోటయ్య నాయక్ ఇచ్చిన రిపోర్టు పై , అనుమానాస్పద కేసుగా సెక్షన్ ఆల్టర్ చేసుకొని దర్యాప్తు చేయగా దర్యాప్తులో మృతుడు రోజు డ్యూటీ కి వెళ్లి వచ్చే క్రమములో బ్రిడ్జి తండాకు చెందిన కాళియా నాయక్ కుమార్తె పిల్లి బంటు బాయితో అక్రమ సంబంధం పెట్టుకొనినట్లు, మృతుడు పిల్లి బంటు బాయి తో అక్రమ సంబంధం గురించి బ్రిడ్జి తండాలో చెడుగా మాట్లాడుకుంటున్నారని ,జీర్ణించుకోలేని పిల్లి బంటు బాయి తండ్రి భూక్యా కాళీయ నాయక్, రామావత్ రవి నాయక్ ని ఎలాగైన అడ్డు తొలగించుకోవాలని నిర్ణయిచుకున్న భూక్యా రాములు నాయక్ , వడితే రవి నాయక్ తో ఒక పథకం ప్రకారం మద్యం మత్తులో వున్న మృతుడిని బ్రిడ్జి తండా వద్ద ఎన్ ఎస్ పి కాలువ వద్ద బ్రిడ్జి పైకి తీసుకొని వెళ్లి గొంతు నులిమి కాలువలో పడవేసి చెంపినట్లు తెలిసింది. తదుపరి కేసు దర్యాప్తులో భాగంగా పల్నాడు జిల్లా ఎస్పీ కంచి శ్రీనివాసరావు ఆదేశాల మేరకు, నరసరావుపేట డి.ఎస్.పి కె. నాగేశ్వరరావు పర్యవేక్షణలో ది.12.09.2024 న 8.00 గంటలకు సమయంలో బొల్లాపల్లి మండలం, లాలిపురం జంక్షన్ వద్ద వినుకొండ రూరల్ సీఐ బి. ప్రభాకర్ , బొల్లాపల్లి ఎస్సై బాలకృష్ణ తన సిబ్బంది సహాయముతో ముద్దాయిలను త్వరిత గతిన అరెస్టు చేయడమైనది.ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్, వినుకొండ రూరల్ సర్కిల్ తెలిపారు.

# మాచర్లలో కాలం చెల్లిన వాల్నట్స్ తిని బాలుడికి అస్వస్థత..

## ఆలస్యంగా వెలుగులోకి.. అవి అమ్మిన యజమానిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్

**మాచర్ల, మేజర్ న్యూస్ :** మాచర్లలో కాలం చెల్లిన నటరాజ్ కంపెనీకి చెందిన వాల్ నట్స్ తిని బాలుడికి అస్వస్థతకు గురైన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. మాచర్ల పట్టణంలోని 20వ వార్డుకు చెందిన బుల్లెద్దుల శివ అనే వినియోగదారుడు ఈ నెల 12 వ తేదీన మాచర్ల పట్టణంలోని బాప్టిస్ట్ చర్చి బజార్లో ఉన్న అయ్యప్ప ట్రేడర్స్ అనే కిరాణా షాపులో నటరాజ్ కంపెనీకి చెందిన వాల్ నట్స్ ప్యాకెట్లను కొనుగోలు చేశాడు. వాల్నట్ ప్యాకెట్‌పై తయారు తేదీ 3.9.2023. ఎక్స్పయిర్ డేట్ 2.3.2024 అని ఉంది. అయితే ఆ తేదీపై వికెసి ప్రైవేట్ లిమిటెడ్ అనే పేరుతో తయారు తేదీ 4.7.24 అని ముద్రించిన మరో స్టిక్కర్ అంటించి పాత తేదీ కనపడకుండా చేసి అమ్ముతున్నారు. ఇది మాచర్ల పట్టణంలోని పార్క్ సెంటర్ బాప్టిస్ట్ చర్చి బజార్లో ఉన్న అయ్యప్ప ట్రేడర్స్ అనే కిరాణా షాపులో ఈ తంతు జరుగుతుంది. ఈనెల 12వ తేదీన బుల్లెద్దుల శివ అనే వినియోగదారుడు నటరాజ్ కంపెనీకి చెందిన ఒక వాల్నట్ ప్యాకెను మొదట కొనుగోలు




చేసి ఇంటికి తీసుకెళ్ళాడు. దానిని తిన్న బాలుడు వాల్నట్ తిన్న కొద్దిసేపటికి అస్వస్థతకు గురి కావడంతో అనుమానం వచ్చిన బాలుడి అన్న శివ వాల్నట్ ప్యాకెట్ను తీసుకొని తయారు తేదీ చూడగా దానిమీద 4.7.24 అనే తేదీతో ముద్రించిన ఒక స్టిక్కర్ అంటించి ఉంది. దానిని తొలగించి చూడగా దాని కింద ప్యాకెట్ పై తయారు అసలు తేది 3.9.2023 మరియు ఎక్స్పైర్ తేదీ 2.3.2024 అని ఉంది. అప్పటికే ఆ వాల్నట్ ప్యాకెట్ ఎక్స్పైర్ తేదీ దాటి 6 నెలలు అయింది. దీంతో అవాక్కయిన శివ మరో రెండు వాల్నట్ ప్యాకెట్స్ ను కొని చూడగా వాటిపై కూడా అలాగే తయారు తేదీ 4.7.24 అని ముద్రించిన స్టిక్కర్లు అంటించి ఉన్నాయి. ఆ ప్యాకెట్లపై కూడా వాటిని తొలగించి చూడగా ఆ స్టిక్కర్ల కింద కాలం చెల్లిన తేదీలు ముద్రించి ఉన్నాయి. దీంతో షాపు వద్దకు వెళ్ళి షాపు యజమాని గోపవరపు పవన్ కుమార్ ను అడుగగా నాకేం తెలియదు నేనుకూడా మీలాగే హైదరాబాద్ లోని శ్యాం అనే డీలర్ వద్ద కొనుకుంటాను అని సమాధానమిచ్చాడు. సరే అతనితో మాకు సంబంధం లేదు మేము మీ షాపులో కొన్నాము కాబట్టి మాకు బిల్లు కావాలని కొనుగోలుదారుడు అడిగాడు. దీంతో నా దగ్గర బిల్లు లేదు మేము చేసే వ్యాపారానికి బిల్లు అవసరం లేదు.. బిల్లు కావాలని కూడా ఎవరూ అడగరు.. నీవు ఎవరికి కంప్లైంట్ చేసినా భయం లేదు పై అధికారులను కూడా మా అసోసియేషన్ తరపున వాళ్ళే మామూళ్ళు ఇచ్చి చూసుకుంటారు, వారికి ప్రతి నెలా మామూలు ఇస్తాము నీకు చేతనైంది చేసుకో నాకేమికాదు అని కొనుగోలుదారుడిని బిల్లు ఇవ్వకుండా బెదిరించి వెనక్కి పంపాడు. నాకు బిల్లు కావాల్సిందే నంటూ గట్టిగా నిలదీయడంతో రేపు రా అని చెప్పి ఆ మరుసటి రోజు 13వ తేదీన బిల్లు ఇచ్చి మీకు చేతనైంది చేసుకోండి అంటూ మరళా కొనుగోలుదారుడిని బెదిరించినట్లు వియోగదారుడు బుల్లెద్దుల శివ వాపోయాడు. ఈ సందర్భంగా శివ మాట్లాడుతూ కాలం చెల్లిన డ్రై ఫ్రూట్స్ అమ్మి ప్రజల ప్రాణాలతో చెలగాట మాడుతున్న షాపు యజమాని పై సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని కోరాడు. ఈవిషయంపై సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేయడంతోపాటు వినియోగదారుల ఫోరంను ఆశ్రయించనున్నట్లు వినియోగదారుడుశివ తెలిపాడు.

# ప్రజా పోరాట యోధుడు కామ్రేడ్ ఏచూరి..

## సంతాప సభలో పలువురు వక్తలు



**నరసరావుపేట, మేజర్ న్యూస్ :** వామపక్ష యోధుడు, సిపిఐ(ఎం) అఖిల భారత ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ సీతారాం ఏచూరి అకాల మరణం కమ్యూనిస్టు ఉద్యమానికి తీరని లోటని విద్యార్థి నేతగా మొదలై సిద్ధాంత వేత్తగా, వామపక్ష మేధావిగా దేశ రాజకీయాలపై అత్యంత ప్రభావాన్ని కలిగించాడని సిపిఎం పల్నాడు జిల్లా కార్యదర్శి గుంటూరు విజయ్ కుమార్ అన్నారు. పల్నాడు జిల్లా కేంద్రం నరసరావుపేట పట్టణం కోటప్పకొండ రోడ్డులోని పల్నాడు విజ్ఞాన కేంద్రం ప్రాంగణంలో శుక్రవారం కామ్రేడ్ ఏచూరి సంతాప సభ జరిగింది. ఈ సభకు సిపిఎం సీనియర్ నాయకులు కామినేని రామారావు అధ్యక్షత వహించగా మరో సీనియర్ నాయకులు ఏవికె దుర్గారావు కామ్రేడ్ ఏచూరి చిత్ర పటానికి పూల మాల వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా విజయ్ కుమార్ మాట్లాడుతూ సిపిఎం నాయకునిగా ఉమ్మడి ఆంధ్రరాష్ట్రంలో జరిగిన అనేక ప్రజా ఉద్యమాల్లో, బహిరంగ సభల్లో పాల్గొని కార్యకర్తలలో వామపక్షభావాలను రేకెత్తించి ఉత్తేజ పరిచి ఉద్యమాలకు దిశా నిర్దేశం చేశారన్నారు. భారతదేశ రాజకీయాలలో ప్రముఖ వ్యక్తిగా ఉన్న కామ్రేడ్ ఏచూరి మృతి సిపిఎంతో పాటు కుల మత పార్టీలకతీతంగా నివాళులర్పించడం గొప్ప విషయమన్నారు. 1952న చైన్నెలో జన్మించిన కామ్రేడ్ ఏచూరి తల్లిదండ్రులు ఉన్నత కొలువులలో ఉండగా విద్యార్థి దశలోనే ప్రజా ఉద్యమాల పట్ల ఆకర్షితులైన ఏచూరి మార్చేందుకు తన మేనమామ అప్పటి ఆంధ్రప్రదేశ్ మాజీ సీఎస్ మోహన్ కందా చేసిన ప్రయత్నాలు బెడిసి చివరకు తన మేనమామనే ప్రజా ఉద్యమాలలోకి రావాలని కోరారని గుర్తు చేశారు. 1974లో సీపీఐ (ఎం) విద్యార్థి విభాగం ఎస్ఎఫ్ఐలో చేరి పార్టీలో అంచెలంచెలుగా ఎదిగారని పార్టీ పొలిట్ బ్యూరో సభ్యుడిగా, రాజ్యసభ్య సభ్యుడిగా ఎన్నో ప్రజా సమస్యలను పార్లమెంటు దృష్టికి తీసుకువచ్చారని గుర్తు చేశారు. 2015, 2022లోనూ పార్టీ ప్రధాన కార్యదర్శిగా ఆయన సేవలందించారన్నారు. వక్తలు మాట్లాడుతూ కామ్రేడ్ సీతారాం ఏచూరి తన 40 ఏళ్లకు పైగా సుధీర్ఘ రాజకీయ జీవితంలో ఆదర్శ కమ్యూనిస్టుగా, ఎస్ఎఫ్ఐ నాయకుడిగా, కమ్యూనిస్టు ఉద్యమ నేతగా అనేక ప్రజాపోరాటలు చేసిన వ్యక్తిగా, ఇందిరా గాంధీ ఎమర్జెన్సీ విధించిన సమయంలో ఎమర్జెన్సీని ఎదిరించిన ధీశాలి అని కొనియాడారు. అనేక ప్రజా సమస్యల పరిష్కారంలో చట్టసభల్లో, ప్రజా ఉద్యమాల్లో, విశేష కృషి చేశారని విద్యార్థి సంఘం నాయకునిగా తన ఉద్యమ ప్రస్థానాన్ని ప్రారంభించి పార్టీ అఖిల భారత కార్యదర్శిగా సేవలందించారన్నారు. అనేక ప్రజా సమస్యల పరిష్కారంలో చట్టసభల్లో, ప్రజా ఉద్యమాల్లో, విశేష కృషి చేశారని వివరించారు. సంతాప సభలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఏపూరి గోపాలరావు, జిల్లా కమిటీ సభ్యులు డి శివకుమారి, జి మల్లేశ్వరి, టి.పెద్దిరాజు, పల్నాడు విజ్ఞాన కేంద్రం కార్యనిర్వాహక కార్యదర్శి షేక్ మస్తాన్ వలి, పల్నాడు బాలోత్సవాల కమిటీ కార్యదర్శి కట్టా కోటేశ్వరరావు,కోయా రామారావు, సిపిఐ సీనియర్ నాయకులు షేక్ బుడే, ఐలు నాయకులు బి.సలీం, మహిళా సంఘం నాయకులు ఫాతిమా, కుమారి, సిపిఎం నాయకులు షేక్ సిలార్ మసూద్, ఎం.ఆంజనేయులు, సరికొండ వెంకటేశ్వరరాజు, ఆవాజ్ జిల్లా ప్రధాన కార్యదర్శి హుస్సేన్,రబ్బాని, సుభాష్ చంద్రబోస్, జిలానీ మాలిక్, అధిక సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

# నరసరావుపేట ఇంజనీరింగ్ కళాశాలలో ఘనంగా ఇంజనీర్స్ డే వేడుకలు..







**నరసరావుపేట, మేజర్ న్యూస్ :** నరసరావుపేట పట్టణంలోని స్థానిక నరసరావుపేట ఇంజనీరింగ్ కళాశాలలో శనివారం 57వ ఇంజనీర్స్ డే వేడుకలు ఘనంగా నిర్వహించామని కళాశాల చైర్మన్ మిట్టపల్లి చక్రవర్తి తెలిపారు. ఈ సందర్భంగా కాలేజీ ప్రిన్సిపల్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఇంజనీరింగ్ ప్రతిభతో అసాధారణ విజయం సాధించిన వారిలో భారతజాతి గర్వించదగ్గ ముద్దుబిడ్డ సర్ మోక్షగుండం విశ్వేశ్వరయ్య అని కొనియాడారు. జ్యోతి ప్రజ్వలన అనంతరం చైర్మన్ మాట్లాడుతూ మనిషి మేధస్సుకు శాస్త్రీయత తోడైతే మహా అద్భుతాలు సృష్టించవచ్చని నిరూపించిన గొప్ప వ్యక్తి విశ్వేశ్వరయ్య అని వెల్లడించారు. మైసూర్ సమీపంలో నిర్మించిన కృష్ణరాజ సాగర్ ఆనకట్లకు ఆయన చీఫ్ ఇంజనీరుగా వ్యవహరించారని గుర్తు చేశారు. కార్యక్రమంలో నాగ సౌజన్య, సునీల్, రమేష్, సివిల్ ఇంజనీరింగ్ విభాగాధిపతులు, విధ్యాపకులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# ఘనంగా "హిందీ దివస్"

**వినుకొండ మేజర్ న్యూస్ :** పట్టణం లోని సీతయ్య నగర్ "శ్రీ విజేత కాన్సెప్ట్ స్కూల్‌లో శనివారం "హిందీ దివస్" వేడుకలు ఘనంగా నిర్వహించారు. విద్యార్థినీ, విద్యార్థులు జాతీయ భాష హిందీలో శు భాకాంక్షలు తెలుపుకున్నారు. హిందీ పదాలతో రూపొందించిన చిత్రమాలి కలను ప్రదర్శించారు. అనంతరం హిందీ భాష పద కోసం పై క్విజ్ పోటీలు నిర్వహించారు. హిందీలో మాట్లాడి విద్యార్థులు తమకు జాతీయ భాష పట్ల గల అభిమానాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ఉపన్యాస కార్యక్ర మంలో పాఠశాల పాఠశాల సెక్రటరీ,




కరెస్పాండెంట్ కావూరి సాయి కుమార్, మేనేజింగ్ డైరెక్టర్ ఆవులమంద బ్రహ్మయ్యలు మాట్లా డుతూ భారత జాతీయోద్యమంలో అఖిల భారతాన్ని జాగృతం చేసి, ఏకతాటిపై నడిపేందుకు హిందీ భాష ఆనాడు దోహదం చేసిందని తెలిపారు. ప్రజల్లో జాతీయ భావాన్ని రగిల్చిన భాషల్లో హిందీ భాష ముందు వరుసలో నిలిచిందని అందుకే గాంధీజీ స్ఫూర్తితో 1949 సెప్టెంబరు 14న రాజ్యాంగంలోని 351 వ అధికరణం 8వ షెడ్యూల్‌లో హిందీని కేంద్ర ప్రభుత్వ అధికార భాషగా గుర్తించిందని, నాటి నుండి ప్రతి ఏటా సెప్టెంబర్ 14న హిందీ భాషా దినోత్సవమును జరుపుకుం టామని వివరించారు. ప్రతి విద్యార్థి మాతృభాష తెలుగుతో పాటు జాతీయ భాష హిందీలో ప్రావీణ్యం సాధించాలని వారు పిలుపు నిచ్చారు. అనంతరం ఏర్పాటు చేసిన సంస్కృతిక కార్యక్రమమాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. హిందీ ఉపాధ్యాయురాలికి సత్కారం జరిగింది. పాఠశాల అధ్యాపకులు, విద్యార్థులు, వారి తల్లి దండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# దొంగల టెక్నాలజీని లాక్ హౌస్ మానిటింగ్ సిస్టం..



**నరసరావుపేట, మేజర్ న్యూస్ :** నరసరావుపేట రూరల్ పరిధిలో ప్రస్తుత పరిస్థితులను బట్టి దొంగలు కొత్త టెక్నాలజీని వాడుతున్నారని దాన్ని అరికట్టడానికే పోలీస్ వ్యవస్థ ఎల్.హెచ్.ఎం.ఎస్ (లాక్డ్ హౌస్ మోనిటరింగ్ సిస్టం) అనే విధానాన్ని తీసుకొచ్చిందని సిఐ రామకృష్ణ అన్నారు. శనివారం విడుదల చేసిన పత్రికా ప్రకటనలో ఆయన మాట్లాడుతూ గతంలోనే ఈ విధానం ద్వారా ఎంతో మంది దొంగలను పట్టుకోవడం, దొంగతనాలను అరికట్టడం జరిగిందని పేర్కొన్నారు. ప్రజలు తమ దూరపు ప్రయాణాలను చేయాలి అనుకుంటున్నారో వారు స్టేషన్కు వచ్చి ఒక అప్లికేషన్ ఫిల్ అప్ చేసి ఇస్తే ఒక కెమెరా వారి ఇంటికి ఫిట్ చేయడం జరుగుతుందని తెలిపారు. ఆ ఇల్లు మా పోలీస్ సర్వైలెన్స్ లో క్షేమంగా.. ఉంటుందని నరసరావుపేట పరిధిలో ఎవరైనా దూరపు ప్రయాణాలు చేయాలనుకుంటున్నారో వారు ఈ ఎల్ హెచ్ ఎం ఎస్ సిస్టంని వాడుకోవాల్సిందిగా సీఐ పి.రామకృష్ణ తెలిపారు.

## సంగీత విద్వాంసురాలు బండి శ్యామలకు గాయత్రీ సంగీత విద్వన్మణి పురస్కారం



**గుంటూరు (సాంస్కృతికం) మేజర్ న్యూస్:** స్థానిక బృందావన్ గార్డెన్స్ శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయ ప్రాంగణం అన్నమయ్య కళావేదికపై గాయత్రీ మహిళా సంగీత సన్మండలి ఆధ్వర్యంలో శనివారం ప్రముఖ సంగీత విద్వాంసురాలు బండి శ్యామలకు గాయత్రీ సంగీత విద్వన్మణి పురస్కార ప్రధానోత్సవ సభ జరిగింది. సభకు సంస్థ ప్రధాన కార్యదర్శి యం.వై. శేషరాణి అధ్యక్షత వహించారు. అతిథులుగా రాష్ట్ర హైకోర్టు స్టాండింగ్ కౌన్సిల్ న్యాయవాది బి. వసంతలక్ష్మి, రాష్ట్ర జుడీషియల్ అకాడమి డైరెక్టర్ అవధానం హరినాథశర్మ, నంబూరు చిట్‌ఫండ్స్ యం.డి. కొండా కోటిరెడ్డి, ఆలయ కమిటి అధ్యక్షులు సీహెచ్. మస్తానయ్య, నాట్యాచార్యులు డాక్టర్ కాజా వేంకట సుబ్రహ్మణ్యం, ప్రముఖ హరికథా భాగవతార్ తుర్లపాటి శంభయాచార్య తదితరులు పాల్గొని బండి శ్యామలకు గాయత్రీ సంగీత విద్వన్మణి పురస్కారంతో ఘనంగా సత్కరించారు. సభానంతరం బండి శ్యామల వీణాపై పలువురు వాగ్గేయకారుల కీర్తనలను శ్రావ్యంగా పలికించి ప్రేక్షకుల ప్రశంసలందుకున్నారు. మృదంగంపై మంగళగిరి శ్రీధర్, ఘటంపై యం. హరిబాబు వాయిద్య సహకారం అందించారు.

## 15 నుండి అమరావతి నిత్యోత్సవం

**గుంటూరు (సాంస్కృతికం) మేజర్ న్యూస్ :** స్థానిక బృందావన గార్డెన్స్ శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయ ప్రాంగణం అన్నమయ్య కళావేదికపై శ్రీ కే.ఆర్.కే.ఎం. మెమోరియల్ అకాడమీ అఫ్ ఫైన్ ఆర్ట్స్ ఆధ్వర్యంలో ఈనెల15,16 తేదీలలో అమరావతి నృత్యోత్సవాలు జరుగుతాయని సంస్థ కార్యదర్శి నాట్యాచారిని కొకావిజయలక్ష్మి తెలిపారు రెండురోజులపాటు జరిగే కార్యక్రమంలో ప్రముఖ నాట్య కళాకారులచే కూచిపూడి నృత్యం,భరతనాట్యం, ఆంధ్ర నాట్యం, కథక్ నృత్యం, పేరిణి నృత్య ప్రదర్శనలు జరుగుతాయన్నారు.

## శ్రీరామ గణేష్ యూత్ ఆధ్వర్యంలో అన్నప్రసాద వితరణ



**తెనాలి రూరల్ న్యూస్.:** మండల గ్రామమైన సంఘంజాగర్లమూడి గ్రామంలో, శ్రీరామ గణేష్ యూత్ ఆధ్వర్యంలో 40 వ వినాయక చవితి వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు. తదుపరి జరిగిన అన్నదాన కార్యక్రమంలో సుమారు 5 వేల మంది భక్తులకు అన్నసంతర్పణ నిర్వహించారు. ఈ ఆదివారం అనగా 15-9-24. తేదీన స్వామివారి,నిమజ్జన కార్యక్రమం ఉంటుందని, శ్రీరామ గణేష్ యూత్, కమిటీ నిర్వాహకులు ఒక ప్రకటనలో తెలియజేశారు.

## వెండి బంగారు నగల వర్తక సంఘం వారి వితరణ



**తెనాలి టౌన్ న్యూస్:** తెనాలి వెండి బంగారు నగల వర్తకులు నేమిచంద్ గోవాణి,వెల్లంపల్లి సత్యనారాయణమూర్తి ఆధ్వర్యంలో శనివారం ఉదయం వరద బాధితుల సహాయార్థం 2 లక్షల రూపాయల విలువగల నిత్యావసర వస్తువులను 200 కిట్లుగా ప్యాకింగ్ చేయించి, కొల్లూరు మండలం, చిలుమూరు లంక గ్రామంలో వరద బాధితులకు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో,వెండి బంగారు నగల వర్తక సంఘ సభ్యులు, నేమిచంద్ గోవాణి,వెల్లంపల్లి సత్యనారాయణమూర్తి, చలువాది కిరణ్ కుమార్, కొత్తమాసు సురేష్ బాబు, కొత్తమాసు లక్ష్మీనారాయణ, కొల్లూరు హర్ష,కొల్లూరు సత్యనారాయణ, అప్పల మోహన్,పట్నాల మణి,కొత్తమాసు ఆనంద్, మురికిపూడి సాయి శరత్ తదితరులు పాల్గొన్నారు.

# కార్మికపక్షపాతి, సీతారాం ఏచూరి : సిపిఎం నివాళి

**తెనాలి టౌన్ న్యూస్ :** సిపిఎం,తెనాలి కమిటీ ఆధ్వర్యంలో, సిపిఎం పార్టీ ప్రధానకార్యదర్శి సీతారాం ఏచూరి కి ఘనంగా నివాళులర్పించారు. ఏవిఎన్ కుమారి,అధ్యక్షత న జరిగిన ఈ కార్యక్రమం లో ఏచూరి చిత్ర పటానికి పూల దండ వేసి నివాళులు అర్పించారు. సీఐటీయూ జిల్లా నాయకులు కెబి.ప్రసాద్ మాట్లాడుతూ, కార్మిక వర్గ పార్టీ అయిన సీపీఎం అఖిల భారత కార్య దర్శి సీతారాంఏచూరి ఈ దేశంలో మహిళా కార్మికుల సమస్యలపైన లోతుగా అధ్యయనం చేసారు అని చెప్పారు. పని ప్రదేశాల్లో లైంగిక వేదింపులు, లింగ నిర్ధారణ పరీక్షలు నిషేధం వున్నా అమలు జరుగుట లేదని ఆడ బిడ్డలను కనటానికి సిద్ధ పడుట లేదని చెప్పారు. సమాన పనికి సమాన వేతనం, అమలు లేదని,విద్యా, ఉపాధి, చట్ట సభల్లో రిజర్వేషన్లు అమలు చేయటం లేదని, మహిళలకు స్వేచ్ఛ, సమానత్వం సౌభ్రాతృత్వం ఇంకా సాధించ లేక పోయామని ఏచూరి వాపోయారని, అందుకోసం పార్టీ పని చేయాలని, పట్టు బట్టే వారని చెప్పారు. మహిళా సాధికారత, మహిళలలో ఆత్మ విశ్వాసం పెంచాలని, చొరవను పెంచాలని, నాయకత్వ లక్షణాలు పెంచాలని, నాయకులుగా అన్ని విభాగాల్లో వారిని రిక్రూట్ చేసు కోవాలి అని చెప్పేవారని. స్కీమ్ వర్కర్ల సమస్యలపై పోరాటాలు చేయాలని, అంగన్వాడి, ఆషా, మిడ్ డే మీల్స్, నేషనల్ హెల్త్ మిషన్ లో పని చేసే మహిళా కార్మికుల కు కనీస వేతనాలు ఇతర సౌకర్యాలు, కల్పించకుండా ప్రజలకు వైద్యం ఎలా అందు తుందని వారి హక్కుల కోసం కృషి చేయాలని చెప్పే వారన్నారు. ఈ సందర్భముగా ఏవిఎన్ కుమారి మాట్లాడుతూ,




తమ హక్కుల కోసం కృషి చేసిన మహనీయులను మర్చి పోలేమని ఏచూరి గారి స్ఫూర్తి తో ముందుకు వెళతామని అదే ఆయన కేచ్చే నివాళి అంజలి అని చెప్పారు. కార్యక్రమంలో బుద్ధిష్ట్ సొసైటీ నాయకులు, వై.అశోక్,షేక్ హుస్సేన్ వలి,షేక్ హేసీనాబేగం మాట్లాడారు. జి.లావణ్య వందన సమర్పణ చేశారు. ఇంకా ఈ కార్యక్రమంలో కె.రాధిక, చంద్ర కళ,ఎన్.సుజాత,కె.కనక దుర్గ,షేక్ జరీనాబేగం,వి.పద్మావతి,పి.మరియమ్మ,బి.యామిని,ఎస్.శ్రీలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

# శిథిలావస్థ లో అగ్ని మాపక కేంద్ర భవనము





- **అర్ధాంతరంగా ఆగిపోయిన అగ్నిమాపక భవన నిర్మాణం...**
- **శిథిలమై తుప్పు పట్టిన ఫైర్ ఇంజన్....**
- **నిధుల లేమితో మూడేళ్లుగా ఆగిపోయిన అగ్నిమాపక భవన నిర్మాణం.....**
- **భయం.. భయం తో శిథిలమైన భవనం లోనే సిబ్బంది విధులు....**
- **నిర్మాణం ప్రారంభించి ఏళ్లు గడుస్తున్నా పూర్తికాని అగ్నిమాపక భవనం...**

**పొన్నూరు మేజర్ న్యూస్:** పొన్నూరులో సుమారుగా ఏళ్ల క్రితం నూతన ప్రాంతీయ అగ్నిమాపకేంద్ర భవనం నిర్మాణానికి శంకుస్థాపన చేసినప్పటికీ ఏళ్లు గడుస్తున్నా నిధుల లేమితో అర్ధాంతరంగా ఆగిపోయింది. గత ప్రభుత్వ హయాంలో ఈ భవన నిర్మాణానికి అప్పటి ప్రజాప్రతినిధులు జోక్యం చేసుకోకపోవడంతో అగ్నిమాపక భవన నిర్మాణం పూర్తి కాలేదు. సుమారు 75 లక్షల రూపాయలతో హోం శాఖ హౌసింగ్ బోర్డు ఇంజనీరింగ్ అధికారులు అగ్నిమాపక భవన నిర్మాణం పనులు ప్రారంభించారు. నిధుల లేమితో మూడు మూడేళ్ల క్రితం ఈ భవన నిర్మాణం పనులు నిలిచిపోయాయి. ఇప్పటికి 75 శాతం మేర నిర్మాణం పనులు పూర్తయ్యాయి. మిగిలిన 25 శాతం పనులు పూర్తి చేయాల్సి ఉంది. ఫ్లోరింగు టైల్స్, ఎలక్ట్రికల్ పనులు, తలుపులు కిటికీలు ఏర్పాటు చేయాల్సి ఉంది .ఈ భవనానికి మెరక పనులు చేపట్టాల్సి ఉంది. ఈ విషయాన్ని స్థానిక శాసనసభ్యులు ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ దృష్టికి పొన్నూరు ఫైర్ స్టేషన్ ఆఫీసర్ ప్రసాదరావు,సిబ్బంది తీసుకువెళ్లారు. దీంతో సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే నరేంద్ర కుమార్ సంబంధిత హోంశాఖ హౌసింగ్ బోర్డ్ ఇంజనీరింగ్ అధికారులను సంప్రదించారు. మిగిలిన అగ్నిమాపక కేంద్ర భవన నిర్మాణం పనులు పూర్తి చేసేందుకు 15వ ఆర్థిక ప్రణాళిక సంఘం నిధులతో అంచనాలు తయారు చేసినట్లు అధికారులు చెప్పారని ఫైర్ స్టేషన్ ఆఫీసర్ ప్రసాదరావు తెలియజేశారు.శిథిలమై కూలటానికి సిద్ధంగా ఉన్న పాత ఫైర్ స్టేషన్. మాజీ రెవెన్యూ శాఖ మంత్రి దివంగత ధూళిపాళ్ల వీరయ్య చౌదరి హయాంలో 1986లో పొన్నూరు ప్రాంతీయ అగ్నిమాపక కేంద్ర భవనం నిర్మించారు. ఈ భవనాన్ని అప్పటి హోం శాఖ మంత్రి వసంత నాగేశ్వరరావు ప్రారంభించారు. 39 సంవత్సరాల క్రితం నిర్మించిన ఈ అగ్నిమాపక భవనం పూర్తిగా శిథిలమై నేల కూలటానికి సిద్ధంగా ఉంది. ఈ భవనం స్లాబ్ పూర్తిగా దెబ్బతిని పెచ్చులు పెచ్చులుగా రాలి పడుతుంది. గోడలు బీటలు వారి పూర్తిగా దెబ్బతిన్నాయి. కింద ఫ్లోరింగ్ పాడైపోయింది. విద్యుత్ తీగలు, బోర్డులు ఎక్కడికక్కడ పగిలిపోయాయి. ఈ అగ్నిమాపక భవనం పల్లంగా ఉండటంతో కొద్దిపాటి వర్షానికి ఈ ప్రాంగణమంతా చెరువుగా మారుతుంది. పూర్తిగా దెబ్బతిన్న పాత అగ్నిమాపక భవనంలోనే సిబ్బంది భయం.. భయం ..భయంతో విధులు నిర్వహిస్తున్నారు. ఈ అగ్నిమాపక కేంద్రం ఏర్పాటు చేసిన సమయంలో ప్రారంభించిన ఫైర్ ఇంజన్ పూర్తిగా శిథిలమైంది. గత కొన్ని సంవత్సరాలుగా వర్షానికి తడిసి, ఎండకు ఎండుతూ తుప్పు పట్టి శిథిలమైంది. ప్రభుత్వ అధికారులు దీనిని ఆక్షన్ ద్వారా వేలం వేయాలని నిర్ణయించి ఎంతో కాలమైంది. అయినప్పటికీ ఇప్పటివరకు తుప్పు పట్టి కునారిల్లుతుంది. సంబంధిత జిల్లా ఫైర్ స్టేషన్ అధికారులు చర్యలు తీసుకొని మధ్యలో ఆగిపోయిన అగ్నిమాపక కేంద్ర భవనం నిర్మాణం పనులు ప్రారంభించి, పూర్తి చేయాలని స్థానిక పట్టణ పరిసర ప్రాంతాల ప్రజలు కోరుతున్నారు.

## పద్మశాలి ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతీయ వార్షికోత్సవ వేడుకలు

**తెనాలి టౌన్ న్యూస్:** పద్మశాలి ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ తృతీయ వార్షికోత్సవ వేడుకలను స్థానిక రామకృష్ణ కవి కళాక్షేత్రంలో ఘనంగా నిర్వహించారు. సంఘ వ్యవస్థాపకులు జీవీఎస్ రామకృష్ణ అధ్యక్షత వహించిన ఈ సభకు, మాజీ శాసనమండలి సభ్యులు ఏఎస్ రామకృష్ణ, మరియు మాజీ ఆప్కాబ్ చైర్మన్ గంజి చిరంజీవి, ముఖ్య అతిథులుగా, గౌరవ అతిథిగా రాష్ట్ర పద్మశాలి. సంఘం కన్వీనర్ జీవీ నాగేశ్వరరావు విచ్చేశారు. ముందుగా పద్మశాలియ సంఘం ఆరాధ్య దైవం,భావన్నారుషి స్వామి వారి చిత్రపటానికి పూలమాలలు వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథి గంజి చిరంజీవి మాట్లాడుతూ, పద్మశాలి ఉద్యోగుల ఐక్యతే, సంఘ సమస్యలకు పరిష్కారం అని పేర్కొన్నారు. ఉద్యోగులు, రిటైర్డ్ ఉద్యోగుల, సమస్యల పరిష్కారానికి తాను పూర్తిగా సహకరిస్తానని తెలిపారు. మరొక అతిథి ఏఎస్ రామకృష్ణ మాట్లాడుతూ, శాస్త్ర సాంకేతిక రంగాల్లో వచ్చిన మార్పులకు అనుగుణంగా చేనేత రంగంలో కూడా సాంకేతికతను అనుభవించుకోవాలని, కొత్త తరహా వస్త్రాలను ప్రజలకు అందించాలని కోరారు. మరొక గౌరవ అతిథి తమిళనాడుకు చెందిన శ్రీ కలైరసి,



సభ్యులకు చేనేత పరిశ్రమలు ఇంజనీరింగ్ సాంకేతికతో పరికరాలు నూలు తయారీపై, ప్రదర్శన ఇచ్చారు నూతన ఆవిష్కరణలను పరిచయం చేశారు.
ఈ కార్యక్రమంలో ,సంఘప్రధాన కార్యదర్శి కె.వి. వి సత్యనారాయణ,కోశాధికారి టి.చంద్రశేఖర్, వివిధ జిల్లాల అధ్యక్ష కార్యదర్శులు,మహిళా విభాగం వారు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, ఉద్యోగులు, రిటైర్డ్ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.